# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

బుధవారం 08, జులై 2026 16 పేజీలు




**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :** తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ యూజింగ్ టెక్నాలజీతో అనే లక్ష్యంతో పోలీస్ అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ అన్నారు.ఖమ్మం జిల్లా పర్యటన లో భాగంగా మంగళవారం జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణపై ఎస్పి కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణలో పకడ్బందీ చర్యలు, బేసిక్ పోలిసింగ్ పై దృష్టి, కీలక సంస్కరణలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... పోలీస్ యూనిఫామ్ ధరించటం అదృష్టంగా భావించి.. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని స్పష్టం చేశారు.

# ఇక ఫ్రెండ్లీ పోలీసింగ్ కాదు..
# ఎఫెక్టింగ్ పోలీస్

- తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ యూజింగ్ టెక్నాలజీ దిశగా తెలంగాణ పోలీస్
- బేసిక్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలి
- సమీక్ష సమావేశంలో డీజీపీ సివి. ఆనంద్



రాష్ట్రంలోని కోట్ల మంది జనాభాలో కేవలం 0.16 శాతం మందికే ఈ అవకాశం లభిస్తుందని చెప్పారు. ఆ గౌరవాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి ప్రజల సేవకు అంకితం కావాలన్నారు.బేసిక్ పోలిసింగ్ పై దృష్టి పెట్టాలని, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి ఆస్తి నేరాలను అరికట్టాలన్నారుచట్టం అనేది సామాన్యులకు రక్షణ కవచంలా అండగా ఉండాలని, కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలిసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.అదేవిదంగా సివిల్, భూ వివాదాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోవద్దని,..స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఇసుక, మట్టి మాఫియా,రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దిదిగివిఠీ 3.0, హాక్ ఐ 3.0, టీజీ కాప్స్ 3.0 వంటి సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఇకపై ఎఫెక్టివ్ పోలీసింగ్, స్మార్ట్ పోలీసింగ్ సమాజ శ్రేయస్సు, ప్రజలకు భరోసా ఇచ్చే దిశగా తెలంగాణ పోలీస్ ముందుకు సాగుతోందని, ఇందుకు గాను

2వ పేజీలో...

# ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందించాలి
- ఇంటర్మీడియట్ కళాశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- ఇంటర్మీడియేట్ విద్య, మౌళిక వసతుల అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూలై 7ప్రభాత వార్త :**
జిల్లాలోని ప్రతి ఇంటర్మీడియట్ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ పనితీరు, విద్యా ఫలితాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణ, వచ్చే విద్యా సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనుల పురోగతి, ప్రైవేట్ జూనియర్ కళాశాలల

2వ పేజీలో...



వివరాలు 2 లో..



# కోటి రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన

**ఖమ్మం అర్బన్, జూలై 7(ప్రభాతవార్త)**
ఖమ్మం నగరం 58 డివిజన్ బి సి కాలనీ నందు కోటి రూపాయల నిధులతో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమలకు శంకుస్థాపన నిర్వహిం చారు.. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శెట్టి రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు నగరాన్ని సుంద రంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తానని దానిలో భాగంగానే ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నానని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిసిసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ

# నకిలీ బంగారంతో.. తిరుపతి వెంకన్నకు కాసులు

- నకిలీ బంగారంతో బ్యాంకులకు బురిడీ
- అమాయక గిరిజనుల పేరుతో నకిలీ గోల్డ్ లోన్లకు కుట్రలు
- ఇప్పటికే పలు ప్రైవేట్ ఫైనాన్స్, బ్యాంకులను మోసగించే యత్నాలు




16 లో..

## ఇక ఫ్రెండ్లీ పోలీసింగ్ కాదు.. ఎఫెక్టింగ్ పోలీస్..!

### మొదటి పేజీ తరువాయి..

ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సీసీ కెమెరాలు, డేటా అనలిటిక్స్, సాక్ష్ వ్యవస్థలతో, నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ స్పష్టం చేశారు. ప్రస్తుతం మావోయిస్టుల కంటే గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఇప్పటికే ఈగల్ పోలీసు బృందాలు గంజాయి సరఫరా, రవాణా మూలలను కట్టడికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. "మాదకద్రవ్యాలపై యుద్ధం చేయాలి.. భావితరాలను కాపాడాలి" అని స్పష్టం చేశారు. డ్రగ్స్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ఛాలెంజ్ గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారిందని, నేరగాళ్ళు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారని, ఇది పోలీసులకు సవాలుగా మారిందన్నారు. ఇందులో విద్యావంతులు ఎక్కువ నష్టపోతున్నారని అన్నారు. తెలంగాణలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం, ప్రత్యేక విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. వాహనదారులు వేగ పరిమితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి అని డీజీపీ స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు."అరైవ్ అలైవ్, డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గయని అన్నారు. రోడ్డు భద్రత కోసం ఈగల్ తరహాలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నమోదవుతున్న నేరాల ధోరణులను, వాటిలో ఉన్న లోపాలను డీజీపీ సమగ్రంగా విశ్లేషించి, దర్యాప్తు నాణ్యత, సత్వర విచారణ, సాంకేతిక వినియోగం, ప్రజల భాగస్వామ్యం పెంపుదల ద్వారా మరింత సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ జిల్లా పోలీసింగ్, నేరాల ధోరణులు, సాంకేతిక ఆధారిత పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా 2026లో 1,700 కిలోల గంజాయి, 2025లో సుమారు 4,000 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వివరించారు. సమావేశంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, మహేష్, శ్రీనివాసులు, సర్వర్, సత్యనారాయణ, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

### మొదటి పేజీ తరువాయి..

అనుమతు లపై సమీక్షించగా, మెరుగుదల పరీక్షల అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులు వివరించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఏస్ మాట్లాడుతూ.. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులపై సమగ్ర విశ్లేషణ చేపట్టి, కారణాలను గుర్తించాలని, ముఖ్యంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉంటున్నారో గుర్తించి ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో అధ్యాపకుల కొరత లేదని, అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని, తరచూ గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కాకపోతే మంచి ఫలితాలు ఆశించలేమని అన్నారు. నవంబర్ నాటికి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రతి విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో విశ్లేషించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సిలబస్, పరీక్షా విధానంలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని బోధన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై జూనియర్ లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులకు రూ. 2.96 కోట్లు మంజూరయ్యాయని, అందులో రూ. 2.26 కోట్లు కళాశాలల ఖాతాలకు విడుదల కాగా ఇప్పటివరకు రూ.1.59 కోట్లు వినియోగించినట్లు తెలిపారు. పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ రికార్డులు, వినియోగ ధృవీకరణ పత్రాలు సకాలంలో సమర్పిస్తే మిగిలిన నిధులు విడుదలవుతాయని చెప్పారు.నిర్మాణ పనులను సామర్థ్యం కలిగిన కాంట్రాక్టర్లకే అప్పగించాలని, అనవసర జాప్యాలకు అవకాశం ఇవ్వవద్దని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.అనుబంధ గుర్తింపు, అవసరమైన అనుమతులు లేకుండా ఏ ప్రైవేట్ జూనియర్ కళాశాల కూడా నిర్వహించ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడేందుకు అవకాశం ఇవ్వబోమన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి, లోపాలను సరిదిద్దుకునేందుకు ఒక నెల గడువు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో శాశ్వత ప్రయోగశాలలు, అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన

ఖమ్మం అర్బన్, జూలై 7(ప్రభాతవార్త)

ఖమ్మం నగరం 58 డివిజన్ బి సి కాలనీ నందు కోటి రూపాయల నిధులతో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు.. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శెట్టి రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తుల కృషి చేస్తానని దానిలో భాగంగానే ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, గిద్దంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్, డిపార్ట్మెంట్ ఇ ఇ కృష్ణలాల్, డి ఇ శ్రీనివాసరావు, ఏ ఇ తేజ, కొండలరావు ,స్థానిక నాయకులు నాంపల్లి శంకరయ్య, పాలడుగు నాగేశ్వరరావు, పోట్ల కళావతి, ఆకుతోట ఉపేందర్, రామాచారీ, పోట్ల నాగేశ్వరరావు, ఏటుకూరి కోటేశ్వరరావు, ఈద్పుగంటి కిషోర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులలో పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్**

**ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి**

**ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు తప్పనిసరిగా పట్టించాలి**

చంద్రుగొండ ప్రభాతవార్త



వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. మంగళవారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా దే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆసుపత్రికి వచ్చిన రోగులను స్వయంగా పలకరించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి చుట్టూ కలియతిరిగి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం డ్రగ్స్ స్టోర్ ను, రక్త పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశాడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు... తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీలు పోషకాహారం తీసుకో వాల్సిన అవసరం, శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ), జూలై 20న నిర్వహించే మాప్‌అప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.




## రోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ సివి.ఆనంద్

**వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెంట్ల పంపిణీ**

**కమ్యూనిటీ పోలిసింగ్ సీసీ కెమెరాలను వర్చువల్‌గా ప్రారంభం**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ప్రజలలో, విద్యార్థులు, వాహనదారులలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఖీరోడ్డు సేఫ్టీ అవగాహన కేంద్రాన్నిఖీ తెలంగాణ రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ ప్రారంభించారు. వీటి ద్వారా ప్రాక్టికల్ డెమోలు, సైన్ బోర్డుల గుర్తింపు తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరిస్తూ. పలువురు వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పోలీసుల భాగస్వామ్యం ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నేలకొండపల్లి మండల ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న 253 సిసి కెమెరాలను పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి వర్చువల్ గా డీజీపీ ప్రారంభించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటులో సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్..! డీజీపీ సాబ్ ఇదర్ దేఖో..!

**కథనంపై డీజీపీ సివి ఆనంద్ ఆరా..**

**ఇక ఉమ్మడి జిల్లాలో పక్కాగా పోలీస్ సంస్కరణలు అమలుకు ఆదేశాలు**

**గీత దాటితే..వేటు తప్పదని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు**

**ఉమ్మడి జిల్లాలో సంచలనం రేకెత్తించిన "వార్త "కథనం**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త




ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోలీస్ సంస్కరణలు పక్కాగా అమలు కావాలని, ఇక బేసిక్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం జిల్లాకు చేరుకొని పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం "డీజీపీ సాబ్ ఇదర్ దేఖో " శీర్షికన వార్త కథనం ప్రచురించింది. పోలీస్ వర్గాల్లో ఈ కథనం సంచలనం రేకెత్తించగా చర్చకు దారి తీసింది. దీంతో డిజిపి సీవీ ఆనంద్ కథనంపై ఆరా తీసినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లాలో పోలీస్ సంస్కరణలు పక్కాగా అమలు కావాలని.. ఇక ఫ్రెండ్లీ పోలీస్ కాదు ఎఫెక్టింగ్ పోలీస్ ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం గస్తీ ఉమ్మరం చేయాలని మాదకద్రవ్యాల నిరంతరము పోలీస్ శాఖ లో కిందిస్థాయి హోంగార్డు నుంచి డీజీపీ వరకు నిరంతరం కృషి చేయాలన్నారు. అక్రమాలకు, అవినీతికి పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, అధికారులు సిబ్బంది గీత దాటితే వేటు తప్పదని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అసాంఘిక శక్తుల పట్ల ఉక్కుపాదం మోపాలని, సోషల్ మీడియాలో పోస్టు పెడుతూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వ్యక్తులను ఎప్పుడు కట్టడి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం పోలీసుల పనితీరు సంతృప్తిగా ఉందని, నేరాల నియంత్రణ కట్టడిలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ గస్తిని ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# ముగ్గురు అక్రమ ఇసుక రవాణాదారుల అరెస్టు

## టిప్పర్ కారు మొబైల్ ఫోన్లు స్వాధీనం

## ఎస్సై విశ్వతేజను అభినందించిన ఏసిపి సీఐ

## అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు

మధిర జూలై 7 (ప్రభాతవార్త)

సరిహద్దు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ తెలిపారు. సోమవారం రాత్రి మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారం క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో టిప్పర్ లో ఇసుకను తరలిస్తూ ఎస్కార్టుగా వెళుతున్న కారును వెంబడించి పట్టుకోవడంతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టైందని ఎస్సై విశ్వతేజ తెలిపారు. ఈ దాడిలో కట్టాల గోపి (25), ముత్తవరపు శిఖామణి (36), నారం శెట్టి ఉమా మహేష్ !! మహేష్ (29)లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.నిందితులను విచారించగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం ఇసుక రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితులు అంగీకరించినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం పోలీసులు వెంబడించి ఇసుకతో నిండిన ఒక టిప్పర్ లారీని పట్టుకోగా, మరో రెండు టిప్పర్లు అక్కడి నుండి పరారయ్యాయి. నిందితుల నుంచి సుమారు 40 టన్నుల ఇసుక లోడుతో ఉన్న టిప్పర్ లారీ, ఎస్కార్ట్‌గా ఉపయోగించిన హోండా ఎక్సెంట్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో కూడా పలుమార్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడి ఖమ్మం తోపాటు జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తుంటామని వెల్లడించారని ఎస్ఐ తెలిపారు. ప్రధాన నిందితుల్లో ఇద్దరు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక రవాణా కేసులో పట్టుబడిన ముగ్గురు నిందితులను మంగళవారం మధిర న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవు :ఈ కేసు విషయమై ఏసీపీ సారంగపాణి , మధిర రూరల్ సీఐ మధు , మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు. అక్రమ ఇసుక ముఠాను పట్టుకున్న మధిర రూరల్ ఎస్సై విశ్వతేజను రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని వారు అభినందించారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 28 రోజుల జైలు శిక్ష

## మరొకరికి పది రోజులు

మధిర జూలై 7 (ప్రభాతవార్త)

మద్యం తాగి వాహనాన్ని నడిపిన కేసులో ఒక వ్యక్తికి మధిర జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ 28 రోజుల జైలు శిక్షణ విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మధిర పట్టణ సీఐ దోమల రమేష్ నేతృత్వంలోమధిర టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి పట్టణంలో వాహనాల తనిఖీ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న క్రమంలో సరిహద్దు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నందిగామ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మద్యం సేవించి వాహనాలు నడుపుతూ అంబేడ్కర్ సెంటర్ లో తనిఖీ లలో దొరకగా వారిపై కేసు నమోదు చేసి మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. వీరిలో మడుపల్లి గ్రామానికి చెందిన సానికల రామకృష్ణ పై నాలుగు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉండడంతో ఇతనికి 28 రోజులు నందిగామ కు చెందిన తాళ్లూరి చిన్న అనే వ్యక్తికి పది రోజుల జైలు శిక్షను మెజిస్ట్రేట్ దీప్తి వేముల విధించారు. కోర్టు శిక్ష విధించిన అనంతరం వారిని ఖమ్మం జైలు కు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు:వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరంగా కఠిన చర్యలు తక్కువని సీఐ దోమల రమేష్ తెలిపారు. ప్రతి వాహనదారుడు మోటార్ వాహనాల చట్టాన్ని అనుసరిస్తూ విధిగా వాహనాలను నడపాలని ఆయన కోరారు.

# కొండ గొర్రెను వేటాడిన వ్యక్తిని అదుపులో తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

## నిందితుడు నుంచి గొర్రె మాంసం, తల, నాటు తుపాకి స్వాధీనం

చంద్రుగొండ(ప్రభాతవార్త)

అడవి కొండ గొర్రెను వేటాడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందని ఫారెస్ట్ డివిజనల్ అధికారి వి మంజుల తెలిపారు. మంగళవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ కె తేజస్విని తో కలిసి ఆమె విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన బూరుగు లక్ష్మీ నారాయణ అనే వ్యక్తి మద్దుకూరు ఫారెస్ట్ అడవిలో కొండ గొర్రెను వేటాడి ఇంట్లో మాంసాన్ని వండుతుండగా ఫారెస్ట్ అధికారులకు నమ్మదగిన సమాచారం రావడంతో ఫారెస్ట్ రేంజ్ అధికారి తేజస్విని తన సిబ్బందితో వెళ్లి ఆ ఇంట్లో తనిఖీలు నిర్వహించగా అతని ఇంట్లో వండిన మాంసం, గొర్రె తల, తో పాటు నాటు తుపాకి, పెద్ద కత్తి, టార్చ్ లైట్, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే నిందితుడిని అదుపులో తీసుకొని వన్య ప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం తరలించడం జరిగిందన్నారు. అలాగే వెటర్నరీ డాక్టర్ వేమూరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి తదుపరి పరీక్షల కోసం భద్రపరవడం జరిగిందన్నారు. అడవులను వన్యప్రాణులను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పుణ్యప్రాణులను చంపిన అడవులను నరికిన అటవీ సంరక్షణ కింద నమోదయ్యే కేసులు రేపటి భవిష్యత్ తరాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతాయని. ఆ కేసులు రేపటి మీ పిల్లల భవిష్యత్తుపై కూడా పడుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు అడవులను సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ కే లక్ష్మీ ప్రమతి, సెక్షన్ ఆఫీసర్ బి రవికుమార్, బీట్ ఆఫీసర్ కుమారి, అటవీ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.



# నేరగాళ్లకు శిక్షలు ఖరారు

## భద్రాచలం కోర్టు సంచలన తీర్పులు

భద్రాచలం క్రైమ్, ప్రభాత వార్త

:భద్రాచలం జుడీషియల్ కోర్టు మంగళవారం రెండు వేర్వేరు కేసుల్లో కీలక తీర్పులు వెల్లడించింది. మహిళపై దాడి చేసిన కేసులో ఒకరికి, భార్యను వేధించిన కేసులో మరొకరికి జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ గౌరవ న్యాయమూర్తి వి. శివ నాయక్ తీర్పునిచ్చారు. మొదటిగా మహిళను కొట్టి, ఇనుప రాడ్డుతో రక్తగాయం చేసిన కేసులో నిందితురాలికి కోర్టు శిక్ష ఖరారు చేసింది. ఈ కేసు పూర్వ పరాలలోకి వెళ్ళగా... భద్రాచలం వెంకటేశ్వర కాలనీకి చెందిన మహమ్మద్ పర్వీన్ అలియాస్ సబీ (భర్త అబ్బుల్లా లతీఫ్) అనే మహిళ, మల్లేశ్వర రెడ్డి అనుమహలు అనే వ్యక్తిపై దాడి చేసి ఇనుప రాడ్డుతో రక్తగాయం చేసింది. దీనిపై బాధితుడు భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదోపవాదాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి వి. శివ నాయక్ నేరం రుజువైనట్లు నిర్ధారించారు. ముద్దాయి మహమ్మద్ పర్వీన్‌కు ఒక సంవత్సరం రెండు నెలల జైలు శిక్ష, అలాగే రూ. 2,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అదేవిధంగా రెండో కేసు అయినా భార్యను క్రూరంగా వేధించిన కేసులో ఓ ప్రభుత్వ ఉద్యోగికి (భర్తకు) కోర్టు జైలు శిక్ష విధించింది. ఈ కేసు పూర్వ పరాల్లోకి వెళ్ళగా... వెంకటాపురం మండలం అలుబాక గ్రామానికి చెందిన తేజావత్ దిలీప్ దాస్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను, అతని కుటుంబ సభ్యులు తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారంటూ భార్య తేజావత్ ప్రమీల గతంలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేసి భద్రాచలం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు.సుదీర్ఘ విచారణ అనంతరం భార్యను వేధించిన నేరానికి గానూ భర్త దిలీప్ దాస్‌కు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, మరియు రూ. 1,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.రెండు కేసుల్లోనూ నిందితులకు శిక్ష పడేలా చేయడంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ( ఏపీపీ) శ్రీధర్ ప్రభుత్వ పక్షాన సమర్థవంతంగా వాదనలు వినిపించారు. వీరికి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ బి. నరసింహారావు, బూర్గంపాడు పోలీస్ స్టేషన్ కోర్టు డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ వై. బాబు సాక్ష్యాలను, రికార్డులను సకాలంలో హాజరుపరిచి సహకరించారు.




# కూసుమంచి మండల కేంద్రంలో టేకు కలప పట్టివేత..

## నేలకొండపల్లి రోడ్డు ఇండెన్ గ్యాస్ కార్యాలయం ఎదురుగా నివాసాల మధ్యలో నిలువ ఉంచిన టేకు దుంగ లను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు... స్వాధీనం చేసుకున్న దుంగల విలువ లక్షల్లో ఉంటుందన్న డీఆర్ఓ, బీట్ ఆఫీసర్

కూసుమంచి, జూలై 7 (ప్రభాతవార్త ) :

కూసుమంచి మండల కేంద్రంలో నిల్వ ఉంచిన టేకు కలపను గుర్తించి మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు బీట్ ఆఫీసర్ ఏ వెంకటేశ్వర్లు



తెలిపారు. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ తనిఖీలలో 13 భారీ టేకు దుంగలను గుర్తించామని ఈ కలపకు కొలతలు తీసుకుని నెంబరింగ్ వేసి స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు. కలప నిలవచిన ప్రదేశంలోని గృహ సముదాయాలలో నివాసం ఉంటున్న వారిని ఈ కలప ఎవరిది అని అడిగితే తమకు సంబంధం లేదని వారు తెలిపారని, అందుకే స్వాధీనం చేసుకున్న కలపను ఖమ్మం అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. విచారణ చేపట్టి కేసు నమోదు చేయనున్నట్లు డీ ఆర్ ఓ కే వీ రావు తెలిపారు. ఈ తనిఖీ లలో బీట్ ఆఫీసర్ తో పాటు సిబ్బంది శ్రావణ్ పాల్గొన్నారు.

# క్వారీలో డంపర్ పల్టీ కొట్టి డ్రైవర్ మృతి

నేలకొండపల్లి, జూలై 7 (ప్రభాతవార్త:

క్వారీలో ప్రమాదవశాత్తు డంపర్ పల్టీ కొట్టి డ్రైవర్ మృతి చెందిన సంఘటన కోర్లగూడెం గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోర్లగూడెం సమీపంలోని ఓ క్వారీలో మంగళవారం డంపర్ పల్టీ కొట్టింది. ఉత్తరప్రదేశ్ కు చెందిన డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. క్వారీ నిర్వాహకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ ను నిర్వహించారు.

# భద్రాచలం బస్టాండ్ వద్ద తప్పిన ఘోర ప్రమాదం

## బస్సుపై పడిన డ్రైవర్

భద్రాచలం టౌన్,(ప్రభాతవార్త :

భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగళవారం ఒక ఆర్టీసీ డ్రైవర్ తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఒక డ్రైవర్ తన విధులను ముగించుకుని, విశ్రాంతి కోసం బస్టాండ్ పైన ఉన్న విశ్రాంతి భవనానికి వెళ్లారు. అక్కడ ఉండగా ఆయనకు అకస్మాత్తుగా ఫిట్స్ (మూర్ఛ) రావడంతో ప్రమాదవశాత్తు భవనం పై నుంచి కిందకు పడిపోయారు.

అయితే, అదే సమయంలో హైదరాబాద్ వెళ్లే రాజధాని బస్సు



ప్లాట్‌ఫాంపై ఉండటంతో, భవనం పై నుంచి పడిన డ్రైవర్ నేరుగా ఆ బస్సు పైన పడ్డారు. దీనివల్ల ఆయనకు తీవ్ర గాయాలు కాకుండా తృటిలో ప్రాణాపాయం తప్పింది. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే స్పందించి చికిత్స అందించారు. ఈ ఘటన చూసిన ప్రయాణికులు ఆశ్చర్యానికి లోనయ్యారు.

# ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**- గౌరవరం ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థినిలకు చక్కటి విద్యాబోధనతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారము అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని గౌరారం బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదులు డార్మెటరీ రూమ్ స్టోర్ రూమ్ వంటశాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక స్థాయి విద్యార్థినిలతో గణితం మరియు ఆంగ్లంలో విద్యార్థినిలు కనపరుస్తున్న ప్రతిభను అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసిస్తూ ఈ పాఠశాలలో అద్భుతమైన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు పదవ తరగతి విద్యార్థినిలను పరీక్షల చివరి 100 రోజుల వరకు వేచి ఉండకుండా విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే క్రమబద్ధమైన కార్యచరణ ప్రణాళికతో ప్రతిరోజు చదివేలా చూడాలని విద్యార్థినిలు కూడా నిరంతర సాధన క్రమశిక్షణ మరియు లక్ష ్యంతో కూడిన ప్రణాళికే అత్యుత్తమ ఫలితాలకు మార్గం సుమగమవుతుందని విద్యార్థినిలకు సూచించారు అలాగే ఉన్నత విద్యా మరియు భవిష్యత్తు ఉద్యోగాల అవకాశాల కోసం ఇప్పటినుంచే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు అనంతరం ప్రకృతిని సంరక్షి ంచే బాధ్యత ప్రతి విద్యార్థినిలో పెంపొందించాలని లక్ష ్యంతో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో సపోటా మొక్కను నాటారు విద్యార్థినిలకు సిద్ధం చేస్తున్న పోషకాహార భోజనాన్ని స్వయంగా పరిశీలించి పరిశుభ్రత నిర్వహణ మరియు ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు ఇదే ప్రమాణాలను నిరంతరం కొనసాగించాలని సిబ్బందికి సూచించారు అలాగే సమీపంలోని జిపిఎస్ పాఠశాల విద్యార్థులను ఏ జి హెచ్ ఎస్ గౌరారం పాఠశాలల్లో విలీనం చేస్తే మరింత మెరుగైన విద్యా అవకాశాలు పిల్లలకు కల్పించవచ్చని అన్నారుఅనంతరం గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి మరియు సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న మార్గదర్శకత్వాన్ని అభినందిస్తూ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు పిఓకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మోతీర్ వీరస్వామి సిబ్బంది పాల్గొన్నారు.




# పేదల పొట్ట కొట్టొద్దు..

**- సర్పంచ్ పూనెం కృష్ణకు సిపిఎం వినతి**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం పాత కూరగాయల మార్కెట్ సెంటర్ లో ఫుట్పాత్ పై ఉన్న దుకాణాలను తొలగించడం సరైంది కాదని, పేదల పొట్ట కొట్టవద్దని సిపిఎం ఆధ్వర్యంలో దుకాణదారులందరూ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ.. ఫుట్పాత్ పై వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించుకుంటున్న చిరు వ్యాపారస్తుల బండ్లను గ్రామపంచాయతీ అధికారులు తొలగించి వారి ఉపాధిని దెబ్బతీయడం సరైనది కాదని అన్నారు. గత 40 సంవత్సరాలుగా పాత కూరగాయల మార్కెట్ సెంటర్ నందు పాత బట్టలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారని, అదేవిధంగా కూరగాయల బండ్లు, పండ్ల బండ్లు, పూల బండ్లు, మట్టి కుండల దుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తున్న వారికి అదే జీవనాధారం అని అన్నారు. చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్పందించిన సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ చిరు వ్యాపారుల పొట్ట కొట్టే ఉద్దేశం లేదని ట్రాఫిక్ కి అంతరాయం కలవకుండా బండ్లు ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి. సంతోష్ కుమార్, 20వ వార్డు మెంబర్ ఇర్పి అనసూయ పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, అజయ్ కుమార్ డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, ఫుట్ పాత్ వ్యాపారుల సంఘం నాయకులు రాము, బాలకృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్టులను ఆదివాసి నిరుద్యోగులతో భర్తీ చేయాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** ఎస్టి రిజర్వేషన్ ప్రకారం అంగనవాడి ఉద్యోగ నియమాలు ఆదివాసి నిరుద్యోగ యువతి తో భర్తీ చేయాలని ఏవిఎస్పి జిల్లా అధ్యక్షుడు మల్లుదొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం లక్షీ ్మ నగరం కేంద్ర పరిధిలో ఆదివాసి విద్యార్థి నాయకుడు పెనుబల్లి చంటి అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో మల్లు దొర మాట్లాడుతూ రాజ్యాంగపరంగా ఆదివాసీలకు ఉన్న జీవోలు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగాలు 100 ఆదివాసి నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఇల్లందు నియోజక వర్గం పినపాక నియోజకవర్గం భద్రాచలం నియోజకవర్గం పూర్తిగా కోయ వారితో ఉన్న ఏజెన్సీ ప్రాంతమని అలాంటి ప్రాంతాలలో ఏజెన్సీ ఉద్యోగ నియామకాలు ఎస్ టి కోయ వాళ్ళతో అంగన్వాడి ఉద్యోగ నోటిఫికేషన్ నియమాకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఏజెన్సీ మండలాలలో కొన్నిచోట్ల వేరే కేటగిరి వాళ్ళకి ప్రభుత్వం అవకాశం కల్పించడాన్ని తప్పు పట్టారు ఏజెన్సీ జీవోలకు అనుగుణంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన మండల అధ్యక్షుడు కాటిబోయిన శ్రీను సీతారామయ్య కాటిబోయిన వెంకటేష్ ప్రమీల సరిత సుష్మా ఆదివాసి నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**- ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేద ప్రజలకు ఆపత్కాలంలో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. చర్ల మండలం కొయ్యోరు గ్రామంకు చెందిన దుబ్బ సుధారాణి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని, ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆశ్రయించగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.29,500లు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును మంగళవారం సదరు మహిళకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేస్తున్న బిజేపి

**- రాముడి హుండీకే శఠగోపం**

**- పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ**

**- సిపిఐ శిక్షణా తరగతుల్లో జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ**




భద్రాచలం, ప్రభాతవార్త : భారతీయ జనతాపార్టీ రాజకీయ పార్టీలను విభజించి లబ్ది పొందే ప్రయత్నంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ ఆరోపించారు. 2004 ఎన్నికల్లో 300 సీట్ల కోసంప్రయత్నం చేసి భంగపడ్డ బిజేపి దేశంలోని రాజీయ పార్టీలను చీల్చి ప్రజాభిప్రాయాన్ని ప్రక్కనపెట్టి పార్లమెంట్లో ఆదిపత్యాన్ని పెంచుకునేందుకు యంపర్లాడుతోందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కౌన్సిల్ సభ్యుల స్థాయి రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు మంగళవారం భద్రాచలంలో ప్రారంభమయ్యాయి. ఈ తరగతులకు ముందు పార్టీ పతాకాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆవిష్కరించారు. శిక్షణా తరగతులను ప్రారంభించిన రామకృష్ణ, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. బిజేపి అధికారంలోనికి రావడానికి కారణమైన రామానామాకే చివరకు శఠగోపంపెట్టే పరిస్థితి తీసుకొస్తోందన్నారు. అయోధ్య రామాలయంలో సుమారు రూ.1400 కోట్లను బిజేపి అనుబంధ సంస్థలైన విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ దారిమళ్లించాయని, దీనిపై మోడి సమాధానం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా రూ.3624 కోట్ల విరాళాలు వచ్చాయని చెబుతున్న మత సంస్థలు దారితప్పిన నిధులపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని రామకృష్ణ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల నిధుల కైంకర్యంతో బిజేపి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. బిజేపీ ఈ 12 ఏళ్ల కాలంలో ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని, ధరలు, నిరుద్యోగం నానాటికీ పెరిగిపోతున్నాయని , తెస్తానని చప్పిన బ్లాక్ మని తీసుకురాలేదని, దేశంలోని అవినీతిని అరికడతానని అధికారంలోనికి వచ్చిన మోడి ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. బిజేపి ఇప్పుడు ఒక వివత్కర స్థితిని ఎదుర్కొంటూ అసత్య ప్రచారంతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రజల అవసరాలను గుర్తించి పాలన చేయని వారిని గద్దె దింపుతున్నారని, ఇందులో యువత ప్రధాన పాత్రపోషిస్తోందని రామకృష్ణ అన్నారు. ప్రస్తుత తరం మార్పు కోరుకుంటోందని తెలిపారు. ఇటీవల దేశంలో కాక్రోచ్ జనతా పార్టీకి వచ్చిన స్పందన తమిళనాడులో టివికే గెలుపు ఇవన్నీ మార్పులను సూచిస్తున్నాయన్నారు.కొత్తగూడెంలో ఒక సానుకూల పరిణామం తొలి మేయర్ గెలిచేందుకు కారణమైందని, అలాంటి పరిస్థితులే దేశంలో పునరావృతం కానున్నాయన్నారు. పెరిగిన నిరుద్యోగం , అవినీతి ఆర్థిక అంతరాలు రానున్న కాలంలో మార్పుకు దారితీస్తాయని ఆయన తెలిపారు. నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్లో లో వచ్చిన పరిణామాలు భారత్లో కూడా రానున్నాయన్నారు. యువత విద్యార్థులను ఆకర్షించడం ద్వారా ముందుకు సాగాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష ్యంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని రామకృష్ణ తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు చేసేందుకు ఆగస్టు 6 తేది నుండి 15 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1న ప్రస్తుతం బిజేపి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చలో డిల్లీ పిలుపునిచ్చామని ఆయన తెలిపారు.తొలిరోజు శిక్షణ తరగతుల్లో మార్క్సిజం సమకాలీన సమాజంలో దాని ప్రాధాన్యత అనే అంశాన్ని ప్రొ యుగల్ రాయల్, తీవ్ర ఆర్థిక సంక్షోబంలో భారదేశం అనే అంశాన్ని బివి మోహన్ రెడ్డి బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, జమ్ముల జితేందర్ రెడ్డి, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎర్రా బాబు, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, ఎస్కె జానీమియా, మున్నా లక్షీ ్మ కుమారి, ఏపూరి లతాదేవి, గోవిందరావు, ఎస్టి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర, కర్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

**- ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారి శరత్**

**ఖమ్మం అర్బన్, జులై 7(ప్రభాతవార్త):** వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు ఫుడ్ సేఫ్టీ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఇన్‌చార్జి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్ తెలిపారు. ఖమ్మం నగరంలోని పిస్తా హౌస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం తన కుమార్తె అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఒక వినియోగదారుడు చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంబంధిత రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, వంటశాల నిర్వహణ, ఆహార భద్రత ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలలో భాగంగా రెండు ఆహార పదార్థాల చట్టబద్ధ (యాక్ట్ ) నమూనాలను సేకరించి, విశ్లేషణ నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్ మాట్లాడుతూ.. ప్రయోగశాల నివేదికలు అందిన అనంతరం వాటిలో తేలిన ఫలితాల ఆధారంగా ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు సురక్షి తమైన, నాణ్యమైన ఆహారం అందేలా జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థలపై ఫుడ్ సేఫ్టీ శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించడంతో పాటు, నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని, ఆహార భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినియోగదారులు ఆహారం తీసుకునే సమయంలో పరిశుభ్రత, నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నాసిరకం, కలుషితమైన లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే ఫుడ్ సేఫ్టీ శాఖ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ఎటువంటి రాజీ లేకుండా ఫుడ్ సేఫ్టీ శాఖ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందించాలి
- ఇంటర్మీడియట్ కళాశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- ఇంటర్మీడియేట్ విద్య, మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులతో సమీక్షి ంచిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జూలై 7ప్రభాతవార్త:**

జిల్లాలోని ప్రతి ఇంటర్మీడియట్ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ పనితీరు, విద్యా ఫలితాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణ, వచ్చే విద్యా సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనుల పురోగతి, ప్రైవేట్ జూనియర్ కళాశాలల అనుమతు లపై సమీక్షి ంచగా, మెరుగుదల పరీక్షల అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులు వివరించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఉత్తీర్ణత సాధించని విద్యార్థులపై సమగ్ర విశ్లేషణ చేపట్టి, కారణాలను గుర్తించాలని, ముఖ్యంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉంటున్నారో గుర్తించి ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో అధ్యాపకుల కొరత లేదని, అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ను తప్పనిసరిగా అమలు చేయాలని, తరచూ గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కాకపోతే మంచి ఫలితాలు ఆశించలేమని అన్నారు. నవంబర్ నాటికి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రతి విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో విశ్లేషించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సిలబస్, పరీక్షా విధానంలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని బోధన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై జూనియర్ లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులకు రూ. 2.96 కోట్లు మంజూరయ్యాయని, అందులో రూ. 2.26 కోట్లు కళాశాలల ఖాతాలకు విడుదల కాగా ఇప్పటివరకు రూ.1.59 కోట్లు వినియోగించినట్లు తెలిపారు. పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ రికార్డులు, వినియోగ ధృవీకరణ పత్రాలు సకాలంలో సమర్పిస్తే మిగిలిన నిధులు విడుదలవుతాయని చెప్పారు. నిర్మాణ పనులను సామర్థ్యం కలిగిన కాంట్రాక్టర్లకే అప్పగించాలని, అనవసర జాప్యాలకు అవకాశం ఇవ్వవద్దని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన కళాశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనుబంధ గుర్తింపు, అవసరమైన అనుమతులు లేకుండా ఏ ప్రైవేట్ జూనియర్ కళాశాల కూడా నిర్వహించ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడేందుకు అవకాశం ఇవ్వబోమన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి, లోపాలను సరిదిద్దుకునేందుకు ఒక నెల గడువు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో శాశ్వత ప్రయోగశాలలు, అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ను అవమానపరుస్తారా..?

- అధికార పార్టీ నాయకులకు ప్రతిపక్ష పార్టీ సర్పంచ్‌లు అంటే ఎందుకంత చులకనా..?
- విలేకరుల సమావేశంలో బోరున విలపిస్తూ సర్పంచ్ ఆవేదన



**పెనుబల్లి, జులై 07, ప్రభాతవార్త:**

పెనుబల్లి గ్రామ సర్పంచ్ ను అధికార పార్టీకి చెందిన నాయకుడు తీవ్ర పదజాలంతో దూషించినట్లు మంగళవారం నిర్వహించిన సమావేశంలో మంగళవారం బోరున విలపిస్తూ తెలిపింది. మండలంలోని పెనుబల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అయిన భూక్య. పాప సోమవారం పంచాయతీ సిబ్బందితో గ్రామంలో సి.సి రోడ్డు పనులు నిర్వహిస్తుండగా అటుగా వచ్చిన గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకుడు వచ్చి పంచాయతీ సిబ్బంది ఎదుటనే కులం పేరుతో దూషించి దుర్భాషలాడారని గత ఆరు నెలలుగా తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు బోరున విలపిస్తూ తెలిపింది. సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన నా మీద గెలవలేకపోయినఅధికార పార్టీ నాయకులు అప్పటినుండి తనపై కక్ష కట్టి తన భర్తను, పిల్లలను తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన తన భర్త సర్పంచ్ అయిన తనను బండి ఎక్కించుకొని తిరిగితే తన భర్తను సస్పెండ్ చేయిస్తానని అలాగే తన పిల్లలు భర్తను కారుతో ఢీకొట్టేందుకు ప్రయత్నించారని ఆమె తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. పెనుబల్లి సర్పంచ్ గా విధులలో చేరిన అప్పటినుండి ఇదే విధముగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తనకు రక్షణ కల్పించి నన్ను ఇబ్బందులకు గురి చేసే వారి పై పోలీసు చర్యలు తీసుకోవాలని, ఇదే విషయమై స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని సర్పంచ్ బి. పాప తెలిపారు. విలేకరుల సమావేశంలో మాజీ జడ్పిటిసి చెక్కిలాల. మోహన్రావు, రామచంద్రరావు బంజర్ సర్పంచ్, జి హైమావతి, మాజీ సర్పంచులు మందడపు. అశోక్ కుమార్, తావూనాయక్, ఉపసర్పంచ్ చీపి. కృష్ణ, మూడు. వాసు, పొట్టపల్లి. నాగప్రసాద్, గౌస్, బొర్రా. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతమవుతున్న సింగరేణి అధికారుల ఆందోళన

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07:** కోల్ ఇండియా తరహాలో పే అప్‌గ్రేడేషన్‌ను వర్తింపజేయాలని, రెండేళ్ల పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 9వ రోజుకు చేరుకున్నాయి. యాజమాన్యం, మంత్రులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిది రోజులుగా దీక్షలు సాగుతున్నా ప్రభుత్వం, యాజమాన్యం చర్చలకు పిలవకపోవడం విచారకరమని, నిరక్ష ్యల్ని వీడకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# నైపుణ్యత పెంపొందించుకోవడం అవసరం

**- ప్రియదర్శని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు**

**- ప్రియదర్శినిలో అడ్వాన్స్డ్ గ్రాడ్యుయేట్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం ప్రారంభం**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 7, ప్రభాతవార్త:**



ఖమ్మంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఐబీఎం స్కిల్ బిల్డ్ టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ గ్రాడ్యుయేట్ లర్నింగ్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం 8వ తేదీ వరకు నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ సాధించడం మాత్రమే సరిపోదు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని, అలాంటి విలువైన అవకాశాన్ని ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విద్యార్థినులకు అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కొత్త విషయాలను నేర్చుకొని, తన ప్రతిభను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో తీర్చిదిద్దడమే మా కళాశాల ముఖ్య లక్ష ్యమని అందుకే ప్రముఖ సంస్థలతో భాగస్వామ్యం ఏర్పరుచుకొని ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుంటామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధస్సు , జనరేటివ్ ఎఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , రోబోటిక్స్, బ్లాక్‌చెయిన్, ఎడ్జ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో వేగంగా రూపాంతరం చెందుతోంది. ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, పరిశ్రమకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను కూడా అలవర్చుకోవడం అత్యంత అవసరమని అన్నారు, ఈ సందర్భంగా టాస్క్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి దినేష్ సలహాలు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యునెట్ ఫౌండేషన్‌కు చెందిన మాస్టర్ ట్రైనర్ పి. అజయ్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ,కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఐ. నరసింహారావు, సి ఎస్ ఎం ఎ ఐ డి విభాగళపతి ఎం వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డి రమేష్, ట్రైనింగ్ ఎంప్లాయిస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.



# జిల్లాలో రైతు భరోసా వాన కాలం 2026 లబ్ధిదారుల వివరాలు

**- వెల్లడించిన జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య**

**ప్రభాతవార్త వ్యవసాయం జూలై 7 :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతు భరోసా వానాకాలం 2026 గాను 8 ఎకరాల వరకు జమ అయిన రైతు భరోసా మొత్తం వివరాలు.1) ఖమ్మం 18174 మంది రైతులకు గాను 20. 87 కోట్లు అందజేత.2) సత్తుపల్లి 83791 మంది రైతులకు గాను 80.36 కోట్లు జామ. 3). పాలేరు 78193 మంది రైతులకు గాను 80.36 కోట్లు జమ. 4) మధిర 87964 మంది రైతులకు గాను 95.25 కోట్లు జమ 5) వైరా 6443 మంది రైతులకు గాను 78.37 జమ. 6) వైరా 64430 మంది రైతులకు గాను 78.37 కోట్లు జమ. 7) ఇల్లందు నియోజకవర్గంలో 1191 మంది రైతులకు గాను 0.97 కోట్లు జమ.మొత్తం ఖమ్మం జిల్లాలో 3 లక్షల 33,75 మంది రైతులకు గాను 367.29 కోట్లు జమ చేయడం జరిగిందని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి దినసరి పుల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు .

# యానంబైలు గ్రామంలో ఎస్‌డబ్ల్యూఎం రూల్స్-2026పై అవగాహన కార్యక్రమం

**పాల్వంచ టౌన్, జూలై 07, ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని యానంబైలు గ్రామపంచాయతీలో ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) రూల్స్-2026పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ తనిఖీలో భాగంగా మండల పంచాయతీ అధికారి శ్రీమతి షబ్న గ్రామ ప్రజలకు నిబంధనలపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ఇంటింటా చెత్త సేకరణకు సహకరించాలని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి పౌరుడు తన సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఎస్‌డబ్ల్యూఎం రూల్స్-2026ను



ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించడం ద్వారా పరిశుభ్రమైన గ్రామాలు, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం, పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు తమ వంతు సహకారం అందిస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రుద్రంపూర్, జూలై 7 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనన్న పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు మొలుగు సాంబశివరావు ఆధ్వర్యంలో పోస్టాఫీస్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ లక్ష్యాలు, మాదిగల హక్కుల సాధన కోసం సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు. కార్యక్రమంలో ఆముదాల కిరణ్ కుమార్, సీతారాములు, శ్రీమన్నారాయణ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలి

**- షీ టీమ్ ఎస్ఐ లక్ష్మణ్**

**కొత్తగూడెం క్రైమ్, జూలై 7 ప్రభాతవార్త:** మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో బూడిదగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో డయల్112, టీ సేఫ్ యాప్ , మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ, అమ్మాయిలు సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహనతో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చెడు మార్గాలకు దూరంగా ఉండి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధన కోసం కృషి చేయాలని చెప్పారు. డయల్ 112 ద్వారా పోలీస్, ఫైర్, అంబులెన్స్, మహిళా, శిశు భద్రతకు సంబంధించిన అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. అలాగే టీ సేఫ్ యాప్ ద్వారా ప్రయాణ సమయంలో పోలీసుల



పర్యవేక్షణతో సురక్షి తంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎలాంటి వేధింపులు లేదా ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్‌ను 8712682131 నంబర్‌లో సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి, ఉపాధ్యాయులు, షీ టీమ్ ఏఎస్ఐ నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

# అపర్ణ కుటుంబానికి సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అండ

**సుజాతనగర్, జూలై 7 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా రిపోర్టర్ అపర్ణ కుటుంబానికి సుజాతనగర్ ప్రెస్ క్లబ్ సభ్యులు మానవత్వాన్ని చాటుతూ సహాయం అందించారు. కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు పిల్లల ఖర్చుల కోసం రూ.1,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చల్లగుండ్ల నరేష్ కుమార్ మాట్లాడుతూ, పాత్రికేయ కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఉబ్బనపల్లి ప్రసాద్, సభ్యులు అజ్జు, రహీం, కత్తి



బాలకృష్ణ, పాల్లుణ, లక్ష్మణ్ నాయక్, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొని తమ వంతు సహాయాన్ని అందించారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

**- వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 7:** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దిబ్బెండల సాయికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చెంగల గురునాథం హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమై నేటికి 32 ఏళ్ల పూర్తి చేసుకుందని, ఉద్యమ చరిత్రను, ఉద్యమ ప్రస్థానాన్ని వివరించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత బహుజన సమాజం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగుల పెన్షన్లు, చిన్న పిల్లల గుండె ఆపరేషన్లు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్ల వంటి ఎన్నో



డిమాండ్లను ఎమ్మార్పీఎస్ ఉద్యమాల ద్వారా సాధించుకున్నామని గుర్తు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కాకటి కృష్ణ, చెంగల నరసింహారావు, కాకటి నరేందర్, నేలాల వెంకట రామారావు, కాకటి సుదర్శనం, పండు, వికాస్, చందు, పవన్, ప్రసాద్, చరణ్, తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని కరివారిగూడెం, కాకర్ల, పాపకొల్లు, పెద్ద హరిజనవాడ, పడమట నరసాపురం, వెంగన్నపాలెం గ్రామాల్లో కూడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.




# సీతంపేట బంజారాలో ఘనంగా సీత్లా పండుగ వేడుకలు

**సుజాతనగర్, జూలై 7 ప్రభాతవార్త:**



సుజాతనగర్ మండలం సీతంపేట బంజారాలో గిరిజన లంబాడీల సంప్రదాయ తొలి పండుగ అయిన ..సీత్లా పండుగ (డాటోడి)..ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు సీత్లా భవాని సహా ఏడుగురు దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలు, పశువులు క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ, సీత్లా పండుగను తెలంగాణ ప్రభుత్వం అధికారిక పండుగగా గుర్తించి వచ్చే ఏడాది నుంచి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతంపేట బంజారా సర్పంచ్ గూగులోతు జానకిరామ్ నాయక్, లావుడియా గోపి నాయక్, చందర్ నాయక్, భూక్యా హథిరాం నాయక్‌తో పాటు వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# సర్ క్యాంపులను సందర్శించిన కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**పాల్వంచ, జూలై 7 ప్రభాతవార్త:** ఓటర్ల నమోదు ప్రత్యేక సవరణ



(ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా పాత పాల్వంచ 46వ డివిజన్‌లో నిర్వహిస్తున్న సర్ క్యాంపులను మంగళవారం కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి సందర్శించారు. డివిజన్ పరిధిలోని 77, 78 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్ల నమోదు దరఖాస్తుల ప్రక్రియను ఆమె పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు చంద్రాచ్యార్, వరుణ్, బీఎల్ఏలు షేక్ ఖాజా మియా, యాటా నాని, రౌతు మల్లేష్, మసనం శరత్, బూసి శ్రీను, ఆర్‌పీ నిమ్మల నాగమణి, యాద నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద తండాలో సీతలా పండుగ

**లక్ష్మీదేవి పల్లి, జూలై 7 ప్రభాతవార్త:**



రేగళ్ల పెద్ద తండలో బంజారా సోదరులు ఎంతో ఘనంగా జరుపుకునే సీత్ల పండుగ పెద్ద తండా ఆడపడుచులు, కుల పెద్దలు, గ్రామ పెద్దలు కలిసి ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య సోనా పాల్గొని మండలంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు బాగా పండాలని ఆ సీత్ల భవాని దేవిని కోరారు. కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు, గ్రామ పెద్దలు, ఉద్యోగస్తులు, యూత్, ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు..

- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

చింతకాని ప్రభాతవార్త జూలై 7:

మండల పరిధిలో నేరడ, బొప్పారం ,నాగిలిగొండతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మన్యం శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవం జన్మదిన వేడుకలను ముందుగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పెరిక నందు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సిర్ర ఉపేందర్, గ్రామ అధ్యక్షులు కోట శంకర్రావు, లు మాట్లాడుతూ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో వడిదొడుకులు నిర్బంధాలు జైలు శిక్షలు అనుభవించి ఈ యొక్క ఉద్యమ ప్రస్థావాన్ని ముందుకు తీసుకు వచ్చినటువంటి ప్రతి గ్రామ మండల జిల్లా రాష్ట్ర నాయకులకు అలాగే ఉద్యమం కోసం ప్రాణాలను త్యాగం చేసిన ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి ఎమ్మార్పీఎస్ ఉద్యమం సాధించినటువంటి



రిజర్వేషన్ ఫలాలను అంకితం చేస్తూ మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పెరిక ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ నాయకులు కనకపుడి శంకర్రావు కోట శంకర్ గాంధీ కనకపుడి నాగయ్య కోటా బిక్షం పెరిక మదర్ కనకపుడి. శివకృష్ణ వంకాయల రాంబాబు దంతల పెళ్లి శంకర్రావు రాంబాబు గురజాల సంజీవరావు మాజీ మండల అధ్యక్షుడు చింతకాని రాయల దావీదు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.




## సర్ పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలి

- మధిర ఎర్రుపాలెం మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

మధిర, జూలై 7 ప్రభాతవార్త:



ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షి కంగా, పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర పట్టణంతో పాటు ఎర్రుపాలెం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న విధానం, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న తీరు, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు కాలనీలు, నివాస ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడారు. ఎన్యూమరేషన్ ఫారాలపై వారికి ఉన్న సందేహాలు, అపోహలను తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఉద్దేశ్యం, ఫారాల ప్రాముఖ్యత, సకాలంలో వివరాలు అందజేయాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితానే మూలాధారం అని, అందులో ప్రతి ఓటరు వివరాలు తప్పులేకుండా నమోదు కావడం అత్యంత కీలకమని ఆయన అన్నారు. ప్రతి నమోదు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించి, పూర్తి చేసిన ఫారాలను నిర్దేశిత గడువులోగా తిరిగి స్వీకరించి డిజిటైజేషన్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.

## సొసైటీలు రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలి

- పట్టణంలో అభివృద్ధి పనుల పరిశీలన
- దెందుకూరు సొసైటీ గోడౌన్ ఆకస్మికంగా తనిఖీ
- మధిరలో మండలంలో పర్యటించిన కలెక్టర్

మధిర జూలై 7 ప్రభాతవార్త :



వ్యవసాయ సహకార పరపతి సంఘాలు రైతులకు జ్ఞానమైన విత్తనాలు ఎరువులు అందించడంతోపాటు రైతు సంక్షేమ పథకాల అమలు లో బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. మంగళవారం ఆయన అదనపు కలెక్టర్ శ్రీజ తో కలిసి మధిర మండలంలో పర్యటించారు. తొలుత మధిర పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయలతో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వైరా నది కి ఇరువైపులా నిర్మాణం చేపడుతున్న రిటైనింగ్ వాల్ పనులను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను అండర్ గ్రౌండ్ కేబుల్ పనులను ఆయన పరిశీలించారు. సందర్భంగా సంబంధిత గుత్తేదారులతో పనులు త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యేలా కృషి చేయాలని సూచించారు. పట్టణంలో పర్యావరణ పరిశుభ్రత పై డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించాలని సందర్భంగా కమిషనర్ ఇజ్రాయిల్ పాల్ ను ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పట్టణంలో పర్యటన క్రమంలో మున్సిపల్



చైర్పర్సన్ సామినేని సుజాత పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు పారుపల్లి విజయ్ కుమార్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి రంగాశ్రీనివాసరావు మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా పర్యవేక్షణ చేపట్టేలా అధికారులను ఆదేశించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అదనపు కలెక్టర్ ప్రత్యేక అధికారిగా అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షి స్తున్నారని తాను కూడా తప్పనిసరిగా స్వయంగా పర్యవేక్షణ నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం ఆయన మండల పరిధిలోని దెందుకూరు పిఏసిఎస్ ను ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన ఆయన పిఏసిఎస్ పరిధిలోని గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందజేయడమే లక్ష్యంగా సొసైటీ పనిచేయాలి. రైతులు కార్యాలయానికి వచ్చినప్పుడు వారిని ఆదరించి, సమస్యలను పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర తహసిల్దార్ రాళ్ల బండిరాంబాబు మధిర ఏడీఏ వాణిశ్రీ, ఏఓ సాయి దీక్షిత్, పీఏసీఎస్ అధ్యక్షులు కోట వెంకట కృష్ణ, గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, సొసైటీ సెక్రెటరీ నెలకుదుటి వెంకటేశ్వరరావు గ్రామ పెద్దలు సొసైటీ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభ విజయవంతానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి...

- ఈ నెల 10న మధ్యాహ్నం 2 గంటలకు పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల ఆర్థిక సాయం....
- మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, ఏర్పాట్లను కలెక్టర్తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల

చింతకాని ప్రభాతవార్త జూలై 7: రైతాంగానికి ప్రత్యక్షంగా ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమాల్లో రైతు భరోసా అత్యంత ప్రధానమైనదని, రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నిధుల పంపిణీ పూర్తి చేసిన అనంతరం రైతుల ఆశీర్వాదం కోరేందుకు ప్రభుత్వం ఈ బహిరంగ సభను నిర్వహిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారూ మండలం లో (మత్కేపల్లి క్రాస్ రోడ్) వద్ద ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా వేదిక, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, రహదారులు, భద్రత, ట్రాఫిక్, ప్రజల రాకపోకలు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుందని తెలిపారు. గతంలో జూన్ 30న నిర్వహించాల్సిన సభ భారీ వర్షాల కారణంగా వాయిదా పడిందని, అదే సభను ఇప్పుడు మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. జూన్ 30న హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం జరిగిందని తెలిపారు ఈ నెల 9వ తేదీ నాటికి రూ.9 వేల కోట్లకు పైగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ పూర్తవుతాయని మంత్రి వెల్లడించారు.



రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నిధుల పంపిణీ పూర్తి చేసిన అనంతరం రైతుల ఆశీర్వాదం కోరేందుకు ప్రభుత్వం ఈ బహిరంగ సభను నిర్వహిస్తోందని అన్నారు. మాట తప్పని ప్రజాపాలనకు రైతు ఆశీర్వాద సభ ఒక చారిత్రక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసం కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, రైతులను ఇబ్బందులకు గురి కాకుండా ఆదుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి, మెట్ట పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే పామాయిల్ సాగు తెలంగాణ రైతులకు వరమని, దేశానికే పామాయిల్ సాగులో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదర్శంగా నిలిచిందని అన్నారు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్కు తరలిస్తున్నామని, దీని ద్వారా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు కూడా భరోసా ఏర్పడిందన్నారు. యాతాలకుంట నుంచి గోదావరి నీటిని విడుదల చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సాగర్ జలాలు ఆలస్యమైనా, రైతులకు ఇబ్బంది కలగకుండా గోదావరి నీటితో ఆరుతడి పంటలను కాపాడేందుకు నీటి పారుదల శాఖను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు ఎరువుల సరఫరాలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, తెలంగాణ రూపొందించిన ఎరువుల యాప్ను కేంద్ర ప్రభుత్వం కూడా ఆదర్శంగా తీసుకుని దేశవ్యాప్తంగా అమలు చేసే దిశగా చర్యలు చేపట్టడం రాష్ట్రానికి గర్వకారణమని దీమా వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని రైతులకు స్థిరమైన ఆదాయం అందించే పంటగా పామాయిల్ సాగును మరింత విస్తరించాలని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం సభా ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పలు సూచనలు చేశారు. సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు ఈ పరిశీలనలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వీకేసీఎంలో హరితహారం..

## - మొక్కలు నాటిన సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు



**రుద్రంపూర్, జూలై 7 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వీకేసీఎం ప్రాజెక్టులో మంగళవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి పి) కె. వెంకటేశ్వర్లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు హరిత కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వీకేసీఎం వ్యూ పాయింట్‌ను సందర్శించిన ఆయన, ప్రాజెక్టులో జరుగుతున్న ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించారు. ఉత్పత్తి పురోగతి, యంత్రాల పనితీరు, భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించి, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని సూచించారు. భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, గనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, ఎన్విరాన్‌మెంట్ జీఎం బి. సైదులు, వీకేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, ఎస్ఓటూ జీఎం ఎం. గోవిందరావు, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# తొమ్మిదో రోజుకు చేరిన సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు

**కొత్తగూడెం, జూలై 7 ప్రభాతవార్త:**
సింగరేణి ప్రధాన కార్యాలయం (కార్పొరేట్ ఏరియా)లో అధికారుల రిలే నిరాహార దీక్షలు మంగళవారం తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. పలు డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం గత తొమ్మిది రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతోంది. మంగళవారం జరిగిన రిలే నిరాహార దీక్షలో డీజీఎం (ఐటీ) ఈఆర్పీ ఈ. వేణుగోపాల్ రావు, డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, సూపరింటెండెంట్ జియాలజిస్ట్ కె. రాజ్ కుమార్, అదనపు మేనేజర్ పి. రవి కిరణ్, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ ఎన్. శ్రీధర్, సీనియర్ హైడ్రోజియాలజిస్ట్ కె. దీపక్, జేటీఓ చి. శ్రీధర్ పాల్గొన్నారు. అధికారుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ రిలే నిరాహార దీక్షలు రోజురోజుకు కొనసాగుతుండగా, తమ డిమాండ్లపై యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని అధికారులు కోరుతున్నారు.



# సుజాతనగర్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**సుజాతనగర్, జూలై 7 ప్రభాతవార్త:**



జిల్లాలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. మంగళవారం సుజాతనగర్ మండలంలో పర్యటించిన ఆయన ప్రభుత్వ పాఠశాల పనితీరుతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల హాజరు, బోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు, భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అనంతరం రాఘవాపురం గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించి బూత్ లెవల్ అధికారులతో (బీఎల్‌వోలు) మాట్లాడారు. గ్రామంలో ఇప్పటివరకు 1,400 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి నిర్ణీత గడువులోగా సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కృష్ణప్రసాద్తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతు మృతి అనంతరం నేత్రదానం..

## - ఇద్దరికి చూపునిచ్చే మహోన్నత నిర్ణయం

**కొత్తగూడెం టౌన్, జూలై 7, ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం అడుగు తండా గ్రామానికి చెందిన రైతు బానోత్ నాగేశ్వరరావు (48) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయన మరణాన్ని విషాదంగా భావించినప్పటికీ, నేత్రదానం చేయాలనే గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సమాచారం అందుకున్న కొత్తగూడెం ఐ బ్యాంక్ టెక్నీషియన్ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న నాగేశ్వరరావు మృతదేహం నుండి నేత్రాలను సేకరించారు. అనంతరం నేత్రదానానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.




మృతుడి కుటుంబ సభ్యుల ఈ మానవతా నిర్ణయాన్ని గ్రామస్థులు, స్థానికులు అభినందిస్తూ, నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపునిచ్చే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

# హోటళ్లు, స్వీట్ల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

## - ఆరు ఆహార నమూనాల సేకరణ..

## - రెండు సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు

**సుజాతనగర్, జూలై 7 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లోని హోటళ్లు, స్వీట్ల తయారీ, విక్రయ దుకాణాలపై ఆహార భద్రత శాఖ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు నిర్వహించిన ఈ తనిఖీల్లో పలు ఆహార వ్యాపార సంస్థలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం తప్పనిసరిగా ఉండాల్సిన రిజిస్ట్రేషన్, లైసెన్సులు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను నిర్ధారించేందుకు మూడు లీగల్ నమూనాలు, మూడు సర్వైలెన్స్ నమూనాలను సేకరించి రాష్ట్ర ఆహార పరీక్షా ప్రయోగశాలకు పంపించారు. అలాగే పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాల్లో లోపాలు గుర్తించిన రెండు ఆహార వ్యాపార సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. ఆహార భద్రత అధికారి శరత్ మాట్లాడుతూ... ప్రతి ఆహార వ్యాపార సంస్థ తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ లేదా లైసెన్సు పొందాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు సురక్షి తమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష ్యంగా జిల్లాలో ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.





# తొగ్గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, మొక్కల పెంపక పనుల పరిశీలన

**పాల్వంచ టౌన్, జూలై 7,ప్రభాతవార్త:**



పాల్వంచ మండలంలోని తోగ్గూడెం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, మొక్కల పెంపకం, సంరక్షణ కార్యక్రమాలను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి.రాజా రావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సర్పంచ్ శోభతో కలిసి గ్రామంలో పర్యటించిన ఆయన,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే గ్రామంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా కృషి చేయాలని ఎంపీడీవో పి.రాజా రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభ,ఏపీఓ రఘుపతి,ఈసీ కె. పుల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి,సంబంధిత శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల దీక్షలకు సంఘీభావం

**కొత్తగూడెం, జూలై 7 ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి మైనింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీఎంఓఏఐ) చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘీభావం ప్రకటించింది. రీజినల్ సెక్రటరీ మధు కృష్ణ మాట్లాడుతూ... అధికారులకు రావాల్సిన పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించి, పే అప్‌గ్రేడేషన్‌ను పూర్తి చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అధికారుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



# పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు తప్పనసరి

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు**

**ఖమ్మం అర్బన్ వైద్య విభాగం, జులై 7(ప్రభాతవార్త):**

పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు తప్పనసరిగా అందించాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు తెలిపారు. మంగళవారం నగరంలోని బాలాజీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా దినోత్సవ సమావేశానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల అంశమైన పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు అందించడం, అలాగే ఆరు నెలల వయస్సు పూర్తయ్యే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం గురించి ఆశా కార్యకర్తలకు వివరించారు. నవజాత శిశువుకు తల్లి ముర్రుపాలు మొదటి టీకా వంటివని, అవి శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని, వివిధ వ్యాధుల బారిన పడకుండా రక్షణ కలుగుతుందని చెప్పారు. ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ విషయంపై విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రతి శిశువుకు ఈ సేవలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణ మాత్రలు



అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గర్భిణీని గర్భధారణ మొదటి మూడు నెలలలోపే వంద శాతం నమోదు చేయాలని, గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలను సకాలంలో అందించాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో అసంక్రమిత వ్యాధుల గుర్తింపునకు చేపడుతున్న ఎన్‌సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ, అర్హులైన ప్రతి వ్యక్తికి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సునంద , సెకండ్ ఏఎన్ఎం శ్రావణి పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వేతనాలు పెంచాలి

**- టెండర్లు పిలవాలని కార్మికులు ధర్నా**

**ఖమ్మం వైద్య విభాగం, జులై 7(ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని వెంటనే జీతాలు పెంచుతూ టెండర్లు పిలవాలని కోరుతూ సిఐటియు టియుసిఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్యలు మాట్లాడుతూ పాత టెండర్ కాలపరిమితి ముగిసినప్పటికీ సంవత్సరకాలం నుంచి వాయిదా వేస్తూ టెండర్లు పిలువకుండా కార్మికుల జీతాలు పెంచకుండా ప్రభుత్వ నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కార్మికులకు జీతాలు పెంచుతూ టెండర్లు పిలవాలని లేనియెడల కార్మికుల దశలవారి పోరాటాలకు సిద్ధమవుతారని వారు హెచ్చరించారు. పెరిగిన ధరలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రేవంత్ రెడ్డి ప్రకటించిన జీతాల పెంపు ప్రతి నెల ఒకటో తారీఖున వేయాల్సిన జీతాలు కూడా సక్రమంగా వేయడం లేదని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన మాత్రం భారీగా ఇస్తుందని ఆచరణలో మాత్రం కార్మికులకి జీతాలు సక్రమంగా చెల్లించకుండా జీవితాలు పెంచకుండా వారి ఆకలి బాధను తీర్చకుండా తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందని వారు విమర్శించారు



ప్రభుత్వం స్పందించి వెంటనే కార్మికులకు జీతాలు పెంచాలని టెండర్లు పిలవాలని వారు డిమాండ్ చేశారు. హాస్పటల్లో బెడ్ల సంఖ్య పెరిగింది కావున కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని దానికి అనుగుణంగా స్వీపర్లను సెక్యూరిటీ గాడ్స్ ని పేషెంట్ కేర్ లను కూడా పెంచాలని చెప్పేసి ఇప్పటికి సరిపడా లేకపోవడం వల్ల కార్మికుల మీద పని భారం తీవ్రంగా పడుతుందని వారు తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల కార్మికులు నిరవదిక ఆందోళనకు సిద్ధమవుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయమ్మ, వెంకటరమణ ,అంబేద్కర్, అశోక్, సత్యవతి రాములమ్మ,నాగేశ్వరరావు. హరీష్. వెంకన్న. మల్లిక. ఉదయ్ శ్రీ. అపర్ణ. ప్రమీల. సుజాత. సుభద్ర. తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ సాదించిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థిని

**- బాల్యం నుండే విద్యతో పాటు కళలపై ఆసక్తి అవసరం**

**- స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 7 ప్రభాతవార్త:** స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థిని బొడ్డు రిషిత క్లాసికల్ నైట్ భరతనాట్యం కూచిపూడి నాట్యం వరల్డ్ రికార్డు కాంపిటిషన్‌లో పాల్గొని 30 నిమిషాలు నిర్విరామంగా కూచిపూడి నాట్యం చేశారు. యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు లో తన పేరు నమోదు చేసుకుని గోల్డెన్ రికార్డు వారి చేతుల మీదుగా సర్టిఫికెట్ మెడల్ సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులకు బాల్యం నుండే విద్యతో పాటు వివిధ కళలపై ఉన్న ఆసక్తికి అనుగుణంగా వారికి నిష్ణాతులైన మాస్టర్స్‌చే నైపుణ్య శిక్షణ ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు వారు నిర్వహించిన క్లాసికల్ నైట్ ఇన్ ఖమ్మం భరతనాట్యం, కూచిపూడి డాన్స్ వరల్డ్ రికార్డు అటెంప్ట్‌లో బి.రిషిత కూచిపూడి నాట్యంతో 30నిమిషాలు నిర్విరామంగా నాట్యం చేసి



తన సత్తా చాటి యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డు సాధించడం చాలా గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో గిన్నీస్ రికార్డు సాధించాలని ఆశీర్వదిస్తూ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జులై 10న జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారిని మాధవి**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జులై 7:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మెగా సిటీ గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ఖమ్మంలో ఉద్యోగాలు కల్పించుటకు జులై 10న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కి ఎదురుగా ఉన్న టి టి డి సి లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఉపాధి అధికారిని ఎన్ మాధవి మంగళవారం ప్రకటన తెలియజేశారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అయిదు ఉద్యోగులకు డిగ్రీ, లేదా ఎంబీఏ అర్హత గలవారు ప్లంబింగ్ టెక్నీషియన్స్ 20 ఉద్యోగాలకు ఏదైనా ఐటిఐ లేదా, ఇంటర్మీడియట్ అర్హత గలవారు 18 నుండి 35 సంవత్సరాల వయసు లోపు కలవారు అర్హులని ఎంపికైన వారికి నెలకు వేతనం 14 వేల నుండి 16 వేలు వరకు ఉంటుందని జిల్లా ఉపాధి అధికారిని ఎన్. మాధవి ఒక ప్రకటన తెలియజేశారు.




## డా ఏ. వి.గిరిసింహారావు ఖమ్మం రాక

**ఖమ్మం వైద్య విభాగం, జులై 7(ప్రభాతవార్త):**



ఖమ్మం ఆర్టీసీ రీజియన్ లో గతంలో మూడు దశాబ్దాలకు పైగా విధులు నిర్వహించి ప్రస్తుతం కరీంనగర్ జోనల్ హాస్పిటల్ లో సీనియర్ మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డా ఎ వి గిరిసింహారావు ఖమ్మం బదిలీ పై రానున్నారు. పదహారు సార్లు మేడారం జాతరలో లోముప్పయి సార్లు భద్రాచలంలో శ్రీరామ నవమికి. రెండు గోదావరి పుష్కరాలలో. కార్మికుల ఆరోగ్యం కోసం వందలాది అవగాహన శిబిరాలు. రక్తదాన శిబిరాలు నిర్వహించి పలువురి అభినందనలు అందుకున్న సుదీర్ఘ అనుభవం ఉన్న వైద్యాధికారి తిరిగి రావడంపట్ల కార్మికులు ఉద్యోగులు. యూనియన్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు..

## ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలి

**- ఉద్యానవన శాఖ అధికారి రాధిక వికాస్**

**- పాఠశాలలో వనం మహోత్సవ వేడుక**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 7, ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి మొక్కలు నాటి సమాజ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఉద్యానవన శాఖ అధికారి రాధిక పిలుపునిచ్చారు. వికాస్ పాఠశాలలో మంగళవారం వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, చెట్ల ప్రాముఖ్యత పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి వన వనమహోత్సవంలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్తి ఒక మొక్కను నాటి దానిని సంరక్షి స్తూ పచ్చని పరిసరాల నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ఉద్యానవన శాఖ అధికారి రాధిక మాట్లాడుతూ.. చెట్ల వల్ల కలిగే పర్యావరణ, ఆరోగ్య సామాజిక ప్రయోజనాలను వివరించి, ప్రతి విద్యార్థి జీవితంలో భాగంగా మొక్కలను నాటి వాటిని సంరక్షి ంచాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ లావణ్య మాట్లాడుతూ.. మొక్కలు నాటడం అనేది సామాజిక బాధ్యతగా పర్యవరణాన్ని పరిరక్షి ంచేందుకు ఎంతో దోహదపడుతుందని ప్రతి విద్యార్థి కూడా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# పామాయిల్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల**



**పినపాక, ప్రభాతవార్త, జూలై 07:**

పామాయిల్ సాగు చేసే రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏడోళ్ల బయ్యారం ఎక్స్ రోడ్లో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పినపాక,కరకగూడెం మండలాల కేంద్రంగా ఉన్న ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ పంట కొనుగోలుకు ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రంను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. పినపాక మండలంలో దుగినేపల్లి,చేగర్శల,టి కొత్తగూడెం, జానంపేట, భుపతిరావుపేట, పాండురంగాపురం, సింగిరెడ్డిపల్లి,గడ్డంపల్లి, ఏడూళ్లబయ్యారం, పినపాక గ్రామాల్లో రైతులు పామాయిల్ పంట సాగు చేస్తున్నారన్నారు. అదేవిధంగా కరకగూడెం మండలంలో అనంతారం, పద్మాపురం,మోతె, కరకగూడెం,ట్టుపల్లి గ్రామాల్లో రైతులు పామాయిల్ పంట సాగు చేస్తున్నారన్నారు.రెండు మండలాలలో పండిన పంటను రైతులు ఎంతో వ్యయప్రయాసలతో అశ్వారావుపేట వరకు తరలించి విక్రయించాలంటే రైతుకు ఆర్థికంగా భారం అవుతుందని అన్నారు. భవిష్యత్‌లో రెండు మండలాల్లో రైతులు పామాయిల్ సాగుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని తెలిపారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత వ్యవసాయ,మార్కెటింగ్ శాఖా అధికారులు స్పందించి ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో అనుకూలమైన ప్రదేశంలో పామాయిల్ పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, పీఏసీఎస్ చైర్మన్ రవివర్మ,సీనియర్ నాయకులు పొనుగోటి భద్రయ్య,పోలిశెట్టి సత్తిబాబు,ముక్కు వెంకటేశ్వరరెడ్డి,రాయల సత్యనారాయణ, బుల్లిబాబు,కొండేరు నాగభూషణం, నాసర్‌రెడ్డి,బూర సురేష్ రామకృష్ణ, చెన్నకేశవులు,సుగ్గాలా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించిన ఎంఈఓ



**అశ్వాపురం, ప్రభాతవార్త, జులై 07:**

ప్రైవేటు పాఠశాలలో కనీస మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి అన్నారు.అశ్వాపురంలోని మండల విద్యా వనరుల కార్యాలయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు.పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల సివిల్ లిస్ట్, ఫీజు పట్టిక,ప్లేగ్రౌండ్,తరగతి గదులు పరిశుభ్రత వాహనాలు ఉన్నవారు అవి ఆర్టీవో పర్మిట్ ఉండాలని విద్యార్థులకు సంబంధించి అశ్వాపురం మండల వ్యాప్తంగా 2263 విద్యార్థుల సంఖ్య డ్రాప్ బాక్స్ లో ఉందని అది అందరూ పికప్ చేసుకునే విధంగా చూడాలని ఆర్టిఐ పరిధిలో అడిగే సమాచారాన్ని సమయానికి మండల విద్యాశాఖ కార్యాలయంలో అందించే విధంగా చూడాలని అలసత్వం వహించొద్దని తదితర అంశాలపై సమావేశం నిర్వహించి ప్రతి నెల కచ్చితంగా పాఠశాల ల సందర్శన ఉంటుందని అన్నారు.నూతనంగా విద్యార్థుల చేరికలు, తొలగింపు తదితర అంశాలపై ఖచ్చితమైన అవగాహన ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల లోని ప్రైవేటు పాఠశాల ల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 07:**

అశ్వాపురంలో రూ.7.50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తోందని అన్నారు.అవసరమైన సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఒరుగంటి రమేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒరుగంటి బిక్షమయ్య, బూరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి రమేష్, సర్పంచ్‌లు మచ్చా నరసింహారావు, ఏనిక ఉషారాణి, తెల్లం నాగమణి, జిమ్మా ఝాన్సీ, కోర్సా కృష్ణ, కుంజా జాను,ఇర్పా కవిత, ఉపసర్పంచ్‌లు హర్ష నాయక్, కొండ్రు విజయలక్ష్మి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తూము రాఘవులు,ఆవుల రవి, బారాజు సంపత్, బచ్చు వెంకటరమణ,రావులపల్లి నరసింహారావు,మట్టా వీరభద్రారెడ్డి, వేముల విజయ్,కమ్మాల వెంకన్న, మానాది వెంకన్న, సామకూరి వెంకన్న,గొడ్ల నాగేశ్వరరావు, చంచల రాము,ఉప్పు మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07:**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలు, చిన్నారులతో ముచ్చటించారు. ఈ పర్యటన లో భాగంగా శివలింగాపురం పీహెచ్‌సీ పరిధిలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం, గాంధీ బొమ్మ సెంటర్‌లోని జెడ్పీహెచ్ ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ పాఠశాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పినపాక నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి మౌలిక వసతులు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా వాతావరణాన్ని కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అక్కడే శివలింగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తొలిముద్ద కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం చిన్నారులకు పోషకాహారం అందించి, కేంద్రం సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆ తర్వాత పీహెచ్‌సీ సమీపంలోని బాలల సదనంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల వసతి, విద్య, వైద్యం, ఆహార నాణ్యతను పరిశీలించి, బాలల సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల, టౌన్ అధ్యక్షులు, జిల్లా, మండల ముఖ్య నాయకులు, మైనారిటీ, మహిళా విభాగాల ప్రతినిధులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




# తెలంగాణ అసెంబ్లీ ట్రైబల్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07:**



తెలంగాణ అసెంబ్లీ షెడ్యూల్డ్ తెగల (ట్రైబల్ వెల్ఫేర్) సంక్షేమ కమిటీ చైర్మన్‌గా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు శాసనసభ స్పీకర్ ఉత్తర్వులు జారీ చేశారు. గిరిజన ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలు, సమస్యలపై అధ్యయనం, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణే ధ్యేయంగా ఈ కమిటీ పనిచేయనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, గిరిజనులకు నాణ్యమైన విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాల ద్వారా గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త,జూలై 07:** పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సకాలంలో గృహ వసతి కల్పించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పినపాక నియోజకవర్గంలో గృహ నిర్మాణాల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, పెండింగ్ పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించాలని, పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గ్రామాల వారీగా పనులను పర్యవేక్షిస్తూ పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07:**

మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మండల పరిధిలోని 36 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల 30 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని, అత్యవసర వైద్య చికిత్సలకు ఈ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, టౌన్ అధ్యక్షులు, వివిధ హోదాల్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌పై సమన్వయ సమావేశం

ఇల్లందు, జూలై 7, ప్రభాతవార్త:





మంగళవారం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టును కొత్తగూడెం జిల్లా న్యాయ సేవల సంస్థ చైర్మన్ ఎం. రాజేందర్ సందర్శించారు. ఈ నెల 18న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్ సందర్భంగా చెక్కు తిరస్కరణ (చెక్ బౌన్స్) కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించే లక్ష్యంతో ఇల్లందు న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ ఎం. రాజేందర్ మాట్లాడుతూ, చెక్కు తిరస్కరణ కేసుల త్వరితగతిన పరిష్కారం కోసం ఇరు పక్షాల న్యాయవాదులు పూర్తి సహకారం అందించాలని కోరారు. దీనికి న్యాయవాదులందరూ సానుకూలంగా స్పందించి, ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టుకు విచ్చేసిన కొత్తగూడెం జిల్లా న్యాయ సేవల సంస్థ చైర్మన్ ఎం. రాజేందర్‌ను న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు న్యాయవాదుల సంఘానికి చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకటో తేదీన జీతాల హామీ అమలు కాలేదు: టీయూసీఐ

ఇల్లందు అర్బన్, జూలై 7, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ, మున్సిపాలిటీ, అటవీ, ప్రభుత్వ ఆస్పత్రులు, మహిళా–శిశు సంక్షేమ శాఖల్లో పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ వేతనాలు అందలేదని టీయూసీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా నాయకులు షేక్ యాకుబ్ షావలి, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఇల్లందులోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, తక్కువ వేతనాలతో జీవనం సాగిస్తున్న కార్మికులకు జీతాల ఆలస్యం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో యూనియన్ నాయకులు రాజేష్, సంపత్, రవిరెడ్డి, అక్బర్, మహేష్, రాజమ్మ, పుష్ప, స్వప్న పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కు అందజేత

ఇల్లందు అర్బన్, జూలై 7, ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఇల్లందు ఏరియాకు చెందిన జేకే5 ఓసీలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వై. లక్ష్మీనర్సయ్య కుమార్తె కుమారి వై. శ్లోక రెడ్డి ఎన్‌సీడబ్ల్యూఏ ఆధ్వర్యంలో ఎన్‌ఐటీ (మెయిన్) ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశం సాధించి మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైంది. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య చేతుల మీదుగా కుమారి వై. శ్లోక రెడ్డికి రూ.16,000 విలువైన మెరిట్ స్కాలర్‌షిప్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జీఎం ఆమెను అభినందిస్తూ ఉన్నత విద్యలో మరింత ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికి సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యస్. ఓ. టూ. జి. యం. రామస్వామి, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, ఏరియా ఇంజనీర్ ఐ.వి.ఎస్.వి. లక్ష్మణమూర్తి, జేకే5 ఓసీ మేనేజర్ పులి పూర్ణచందర్ రావు, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, ఎస్టేట్ అధికారి శివ వీర కుమార్, క్లర్క్ రవితో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అధికారుల రిలే దీక్షలకు ఆల్ మేవా సంఘీభావం

కొత్తగూడెం టౌన్, జూలై 7 ప్రభాతవార్త:



కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా శ్రీ ఇంక్లైన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న నిరాహార దీక్షలకు ఆల్ మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఆల్ మేవా) సంఘీభావం ప్రకటించింది. మంగళవారం దీక్షా శిబిరాన్ని ఆల్ మేవా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ దస్తగిరి, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఆశీఫ్ హుస్సేన్, గౌరవ అధ్యక్షుడు షేక్ జహంగీర్ షరీఫ్ సందర్శించి, దీక్షలో పాల్గొంటున్న అధికారులకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ లేవనెత్తిన న్యాయమైన సమస్యలను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా సింగరేణి నాయకులు షేక్ జానిమియా, అజీముద్దీన్, నయీమ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు పంట కాలువలకోసం భూసర్వే

చంద్రుగొండ ప్రభాతవార్త:





చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో పంట కాలువల కోసం అధికారులు మంగళవారం భూ సర్వే ప్రారంభించారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా పంట కాలువలకు నీటి సరఫరా చేసేందుకు భూ సర్వే జరుగుతుంది. రెవిన్యూ అధికారులు, సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు హాజరై సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వరప్రసాద్, సీతారామ ప్రాజెక్టు డీఈ నాగేశ్వరరావు, ఏఈలు దయాకర్‌రెడ్డి, గణేష్, సర్వేయర్ లక్ష్మణరావు, ఆర్ఐలు తిరుపతిరావు, అశోక్, జీపీవో నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సీజనల్ వ్యాధులలో పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్
- ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి
- ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు తప్పనిసరిగా పట్టించాలి

చంద్రుగొండ ప్రభాతవార్త :






వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. మంగళవారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆసుపత్రికి వచ్చిన రోగులను స్వయంగా పలకరించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి చుట్టూ కలియతిరిగి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం డ్రగ్స్ స్టోర్ ను, రక్త పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశాడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు... తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణీలు పోషకాహారం తీసుకోవాల్సిన అవసరం, శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ), జూలై 20న నిర్వహించే మాప్‌అప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. యాంటీ లార్వా సర్వేలు, డ్రై డే కార్యక్రమాలు, రోగ నిరోధక టీకాలు, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కోసం మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ప్లాంట్ నీటి కంటే మిషన్ భగీరథ నీరే ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. ఆసుపత్రికి త్వరలోనే రెండో వైద్యుడిని నియమించే చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు వర్షాకాల వ్యాధుల నివారణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, దోమల నివారణకు దోమతెరలు వినియోగించడంతో పాటు సాయంత్రం వేళల్లో కిటికీలు, తలుపులు మూసివేసేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. రాము, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. హరికృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ రాంప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ ఎస్. పూర్ణారావు, హెల్త్ విజిటర్ బుజ్జమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంకంపాలెం పాఠశాలలో గుప్పెడు గింజల తయారీ కార్యక్రమం

దమ్మపేట, జూలై 7 (ప్రభాతవార్త):
పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండలంలోని అంకంపాలెం పాఠశాలలో 'గుప్పెడు గింజల' (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పర్యావరణ హిత కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ





డైరెక్టర్ చందన, దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మట్టి, సహజ ఎరువు వివిధ రకాల విత్తనాలను ఉపయోగించి విద్యార్థులు అత్యంత ప్రతిభావంతంగా 5000 సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన ఈ 5000 సీడ్ బాల్స్ ను వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలు, అటవీ ప్రాంతాల్లో చల్లడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించవచ్చు అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి దశ నుంచే ప్రకృతిపై అవగాహన, సామాజిక బాధ్యత పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శారద, వార్డెన్ నాగమణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జూపల్లి

అశ్వారావుపేట రూరల్, జూలై 7 (ప్రభాతవార్త):
మండలం పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన పాకనాటి పోలయ్య పూరి ఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. కాగా ఈ



విషయం తెలుసుకున్న వెంటనే అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందేలా ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో, అధికారులతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆలీబాబా బేగ్ మృతి

### బిల్లుపాడు లో విషాదం

తల్లాడ జూలై 7 :(ప్రభాతవార్త
తల్లాడ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు దివంగత కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కంపూడి కృష్ణమూర్తి కి నమ్మిన బంటుగా ఉన్న పఠాన్ అలీ బాబా బెగ్ 70 వారం రోజుల నుండి మృత్యుతో పోరాడుతూ



మంగళవారం తుది శ్వాస విడిచారు తల్లాడ లోని జాతీయ రహదారి పక్కన ఉన్న స్మశాన వాటిక సమీపంలో వారం రోజులు క్రితం గుర్తుతెలియని వాహనం ఢీకొని వారం రోజుల నుండి ఖమ్మంలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో సోదర భావంగా ఉండే ఆలీబాబా మరణ వార్త వినగానే గ్రామంలోని వందల సంఖ్యలో మహిళలు పౌరులు తరలిరాగా తల్లాడ మండలం నుండి నాయకులు కడసారి చూపు కోసం బిల్లుపాడు తరలి వెళ్లారు జక్కంపూడి కుటుంబ సభ్యులందరూ హరి బాబా ఇంటి వద్ద విషాదంలో ఉన్నారు అయితే అలీబాబా రెండుసార్లు మండల పరిషత్ కు కో ఆప్షన్ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఆలీబాబా కు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు

**పలువురు నివాళులు**

అలీ బాబా మృతదేహాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగు నూరి లక్ష్మ రెడ్డి, కేతినేని హరిచంద్ర ,దొండేటి వీరారెడ్డి ,జక్కంపూడి కిషోర్, జక్కంపూడి చంద్రశేఖర్ ,దీవెల కృష్ణయ్య, రాయల రాము తుమ్మలపల్లి రమేష్ మారెళ్ళ మల్లికార్జున్ వెల్లంకి వెంకటయ్య దీవెన బాబు సర్పంచులు ఎన్నిక కృష్ణవేణి దీవెల వెంకటేశ్వరరావు తోట రామారావు కాపారామారావు వేమిరెడ్డి కృష్ణారెడ్డి డాక్టర్ రామకృష్ణ సామినేని రామ అప్పారావు దిరిశాల సత్యనారాయణ సంక్రాంతి భాస్కరరావు పాల్గొన్నారు

## తల్లాడ మండలంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా రెపరెపలు

.. తల్లాడ జూలై 7 :(ప్రభాత్ వార్త
తల్లాడ మండలంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ జెండాలు రెపరెపలాడాయి మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు జరపడం జరిగిందని ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వర మాదిగ వెల్లడించారు తల్లాడ లో స్తూపం ను అలంకరించి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎక్కిరాల నాగేశ్వరరావు కోట బలరాం మాగంటి వెంకటి ఆదోని సుధాకర్ ఆదూరి రవి సంఘసాని హరి తదితరులు పాల్గొన్నారు




## ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలి

### కామేపల్లి తాసిల్దార్ కె వి శ్రీనివాసరావు

కామేపల్లి, జూలై 7 (ప్రభాతవార్త):
ప్రతి ఇంటిని బిఎల్వోలు సందర్శించి ఓటర్ల వివరాలను ఎటువంటి తప్పులు లే కుండా నమోదు చేయాలని తాసిల్దార్ కె.వి శ్రీనివాసరావు కోరారు. కామేపల్లి రైతు వేదికలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ( ఎస్ ఐ ఆర్ పై ) మంగళవా రం బిఎల్వోలు, సర్పంచులతో నిర్వహించిన సమావేశంలో ఆయన బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ప్రక్రియ పూర్తి చేయాలని అ న్నారు. స్వీకరించిన ఫారాలను వేగంగా డి జిటైజేషన్ చేయాలని కోరారు.




## నారాయణపురంలో వన మీజుతిత్సవం

అశ్వారావుపేట అర్బన్, జూలై 7 (ప్రభాతవార్త):
మండలంలోని నారాయణపురం గ్రామ పంచాయతీలో వనమహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మడకం



కుమారి ఆంధ్రయ్య, ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, పంచాయతీ కార్యదర్శి బానోత్ మహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి ్మల ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మీ ఇంటి ఆవరణలో తప్పనిసరిగా మొక్కలు నాటాలని, మొక్కలు ప్రకృతిని కాపాడటంతో పాటు మనకు ప్రాణాధా రమైన ఆక్సిజన్ను అందిస్తాయని, హరిత నారాయణపురం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం నెమలిపేట, పెంచికలపాడు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి నాగేంద్ర, పెదపూడి సత్యవతి, సోయం ప్రసాద్, కుంజా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దమ్మపేటలో పలు సేవా కార్యక్రమాలు

దమ్మపేట, జూలై 7 (ప్రభాతవార్త):
నేడు అనగా బుధవారం మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, పట్టణ అధ్యక్షులు చిన్న చెట్టి చిట్టిబాబుల ఆధ్వర్యంలో పలు సేవా



కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దమ్మపేటలో వైఎసఆర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం వినాయక ఫంక్షన్ హాల్ వద్ద యువభారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడుతుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కక్కిరాల రమేష్ కోరారు.

## నీటిని ఒడిసి పట్టండి పంటలను కాపాడుకోండి..

తల్లాడ జూలై 7: (ప్రభాతవార్త
ఫారం పాండ్ల నిర్మాణంతో రైతులు నీటిని ఒడిసిపట్టి పంటలను కాపాడుకోవాలని మండల ఏవో ఎండి తాజుద్దీన్ విజ్ఞప్తి చేశారు వ్యవసాయంలో నీటి కొరతను అధిగమించడం కోసం వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫారం పాండు నిర్మించుకోవాలని కోరారు ఫారం పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని అవసరమైన సమయంలో పంటలకు కాపాడుకోవచ్చని ఎండాకాలంలో పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని కూడా తెలిపారు ఫారం పాండ్లు కావలసినవారు సమీప లను కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు

## రహదారి పనుల్లో కల్వర్టు నిర్మాణం విస్మరించారు

**అంత రహదారులపై నిలిచిన వరద నీరుఈ నీటికి దారేది?**

**నిరసన తెలుపుతున్న స్థానికులు**

*కారేపల్లి జూలై 7 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో లింక్ రహదారుల నిర్మాణం ప్రారంభించేటప్పుడు గతంలో ఆ రహదారి మార్గాలపై వరద నీరు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటుచేసిన కల్వర్టులు అదనంగా ఏర్పాటు చేయాల్సిన కలవర్టు నిర్మాణాలు పూర్తయిన తర్వాత రహదారి పనులు ప్రారంభిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. వీటికి సంబంధించి పంచాయతీ అధికారుల నిరక్ష్యం సంబంధిత కాంట్రాక్టర్ వైఫల్యంతో రహదారి పక్కన వరద నీరు నిలిచి పోవడంతో స్థానిక ప్రజలు పడుతున్న లకు నిరసనగా మంగళవారం గిద్దె వారి గూడెం గ్రామంలో స్థానికులు అంతర్ రహదారిపై తమ నిరసనలు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం బజ్జ తండ నుండి గిద్దవారిగూడెం గ్రామం వరకు సుమారు ఒక కిలోమీటరు బీటీ నిర్మాణ పనులు 2025 సెప్టెంబర్ నెలలో 82 లక్షల వ్యయంతో లింకు రహదారి నిర్మాణం పనులు ప్రారంభించారు. వాస్తవానికి రహదారి మార్గంలో గతంలో ఉన్న కల్వర్టుల నిర్మాణం చేపట్టడంతో పాటు, వరద నీరు వెళ్లే విధంగా సంబంధిత కాంట్రాక్టర్ కలవర్టు పనులు పూర్తి చేసి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్ రహదారి పనులు ప్రారంభించి కంకర వేయడం పూర్తి చేశారు. గతంలో రహదారి మార్గం పై ఉన్న పాత కలవర్టును పూర్తిగా మూసివేయడంతో పాటు వరద నీరు పోవాల్సిన ప్రాంతాల్లో కలవర్టు లేకపోవడం నేడు ప్రధాన సమస్యగా మారింది. ఇటు పంచాయతీ పట్టించుకోకపోవడం అటు కాంట్రాక్టర్ కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో పలు కుటుంబాలకు ఇబ్బందికరంగా మారింది. గిద్ద వారి గూడెం ప్రధాన రహదారి మార్గం ప్రక్కన మూడు అడుగులకు పైగా వరద నీరు నిలిచి స్థానిక ఇళ్లలోకి నీరు వెళ్లడంతో పలు కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ విషయమై స్థానిక ప్రజలు పలుమార్లు కాంట్రాక్టర్ పంచాయతీరాజ్ అధికారులకు తమ బాధను విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు నిర్దేశించిన ప్రణాళిక కనుగుణంగా చేయాల్సిన పనులు నిర్వర్తించకపోవడం ఈ పరిస్థితికి దారితీసింది. ఇప్పుడు ప్రధానంగా పాత కలవర్టును మరమ్మత్తు చేయడంతో పాటు తక్షణమే దిగువ ప్రాంతాలకు వరద నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడుతామని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ పంచాయతీరాజ్ అధికారులు స్పందించి అంతర్ రహదారుల పై నిలిచిన వరద నీరు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## మున్సిపాలిటీ సమస్యలను పరిష్కరించాలి

**శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి**

**జనాభా కనుగుణంగా మోలిక సదుపాయాలు కల్పించాలి.**

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం**

**ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజకు వినతి**

*వైరా టౌన్ జులై 7 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల ముందు శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని, పెరుగుతున్న జనాభా కనుగుణంగా వైరా మున్సిపాలిటీలో మోలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ లోని తక్షణ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో డ్రైనేజీలు, పారిశుద్ధం పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో జరగాలని అన్నారు. మున్సిపాలిటీ ఏర్పడిన అప్పటి నుండీ నేటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం, మున్సిపాలిటీలోని పాలకవర్గం ఒకే పార్టీ అయినప్పటికీ, ఇప్పటివరకు వైరా మున్సిపాలిటీకి పర్మినెంట్ గా డంపింగ్ యార్డ్ లేకపోవడం బాధాకరమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోజువారీగా వస్తున్న టన్నులు కొద్ది చెత్తను ఎక్కడో అక్కడ పడవేసి చేతులు దులుపుకుంటున్నారని, ఇటు పాలక వర్గానికి, అటు అధికారులకి కనీస బాధ్యత లేదని విమర్శించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఎప్పటినుంచో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలని, వర్షాకాల సీజన్లో డ్రైనేజీల మురుగు నీరు పూర్తిస్థాయిలో బయటికి వెళ్లక దుర్వాసన తోపాటు దోమలకు పుట్టినిల్లుగా మారాయని, అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సందర్భాల్లో పార్టీ ఆద్వర్యంలో నిర్దిష్టంగా అన్ని వార్డులలో సర్వే నిర్వహించి ఎక్కడ ఏ సమస్య ఉన్నది వినతి పత్రం రూపంలో అధికారులకు ఇచిన్నప్పటికీ ఆ పనులు అమలు జరగటం లేదని విమర్శించారు. 9వ వార్డులో గుంటుపల్లి పురుషోత్తం ఇంటి వద్ద అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీని పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని, రెసిడెన్షియల్ స్కూల్ గోడ పక్కన రాజశేఖర్ నగర్ ప్రారంభంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, వైరా చెరువు కుడి కాలువ ఇందిరమ్మ కాలనీ వద్ద కాలనీవాసులు చెత్త కాలువలో పడేయడం వలన కాలువ పూడి పోయిందని, అది సాగునీటి కాలువ అని గుర్తించే పరిస్థితి లేదని, వైరా మున్సిపాలిటీ డ్రైనేజీగా సాగు కాలువ ఉన్నా అధికారులు పట్టించుకోవటం లేదని, వెంటనే చెత్తను తొలగించి శాశ్వతంగా చెత్త కాలువలో వేయకుండా పరిష్కారాన్ని ఏర్పాటు చేయాలని, తల్లాడ రోడ్లో ప్రధానమైన డ్రైనేజీని, బ్రాహ్మణపల్లి కామిశెట్టి కల్యాణ మండపం రోడ్డు డ్రైనేజీకి లింకు కలపటం వల్ల డ్రైనేజీ నుంచి వచ్చే నీటికి చిన్న కాలువ సరిపోవటం లేదని దాన్ని పునఃనిర్మాణం ప్రారంభించాలని తదితర ప్రధానమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ప్రత్యేక ఆందోళనలు చేపడతామని తెలిపారు. అదనపు కలెక్టర్ శ్రీజ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ నాయకులు హరి వెంకటేశ్వరావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల్ పాషా, కామినేని రవి, గుమ్మా నరసింహారావు, కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, చిత్తూరు మురళి, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఓట్లు తొలగింపుకు బిజెపి కాంగ్రెస్ కుట్ర...

**ఆర్ జె సి కృ సర్ ప్రక్రియను నెల రోజులు గడువు పెంచాలి**

**బి ఎల్ వో లకు సరైన శిక్షణ అందించాలి**

*వైరా టౌన్ జూలై 7 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓట్లను తొలగించేందుకు బిజెపి కాంగ్రెస్ కుట్ర పండుతుందని వైరా నియోజకవర్గ సర్ ఇన్చార్జ్ మాజీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన వైరాలోని ఆయన బిఎల్ఏ ల పనితీరుపై ఆకస్మికంగా పర్యవేక్షించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బిఎల్ఎలు బిఎల్ఓ ల పనితీరును సమీక్షించారు బిఎల్ఓ లతో మాట్లాడుతూ ప్రతి ఓటరు కు కావలసిన సరైన పత్రాలు ఉన్నాయా లేదా అనే విషయంపై ఆరా తీశారు. బిఎల్ఓ లకు సరైన శిక్షణ లేకపోవడంతో పలు వార్డుల్లో అయోమయ పరిస్థితి నెలకొందని 2002 ఓటర్ లిస్ట్ లో ఉన్న ఓటర్లు మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారని అవి కూడా తప్పులతడకగా ఉందని వాటిని తక్షణమే పున పరిశీలించాలని కోరారు. 2002 మ్యాపింగ్ సక్రమంగా లేదని తక్షణమే మార్పు చేయాలని డిమాండ్ చేశారు. కొందరికి లింకు దొరక్క ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే లింకును పునరుద్ధించాలని కోరారు. సర్ గడువును మరో నెల రోజులు పొడిగించాలని బి ఎల్ ఓ బి ఎల్ ఎ సరైన శిక్షణ అందించి ఓటర్ లిస్ట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బిఆర్ఎస్ ఓట్లు సవరించేందుకు బీఆర్ఎస్ బిఎల్ఎలు ప్రతి ఇంటికి వచ్చి పారాలను పూర్తి చేస్తారని ఓటర్లు ఎలాంటి గందరగోళానికి గురికావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వనమ విశ్వేశ్వర రావు, కట్టా కృష్ణార్జునరావ్, మాజీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, అప్పం సురేష్ పాల్గొన్నారు.






## కామేపల్లి మండల వ్యాప్తంగా ఘనంగాఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మం గళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పండితాపురం, కొత్త లిం గాల, జాస్తిపల్లి, మద్దులపల్లి, సాతానిగూడెం, కామేపల్లి, ఊట్కూరు, గోవింద్రాల బం జర, పొన్నెకల్లు, పింజరమడుగు తదితగ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి నాయకులు మా ట్లాడారు. మూడు దశాబ్దాలు గా కొనసాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తో సాధించు కున్నామని, ఆ సాధన క్రమంలో పద్మశ్రీ కృష్ణ మాదిగ ప్రణాళిక బద్ధమైన ఉద్యమ కార్యచరణను అమలు చేయుటలో మం డలం, గ్రామాలలో ఉద్యమం లో పని చేస్తున్నా నాయకులు





ఎంతోమంది కేసులు, నిర్బంధాలు, జైలు పాలు, ప్రాణత్యాగాలు జ రిగాయని అన్నారు. తెలంగాణ రాష్టం లోని గ్రూప్ టూ కేటగిరీ కింద 9 శాతం ఎస్సీ వర్గీకరణ అమలవుతుందన్నారు. ఒక బలమైన ఉద్యమాన్ని కొనసాగించడం జరిగిందని తెలిపారు. వర్గీకరణ ఉద్యమాన్ని కొన సాగించుకుంటూ ఈ సమాజంలో ఉన్న అసమానతలపై వాటిని సాధించుకునే క్రమంలో ఉద్యమ కార్యచరణను అమలు చేయడంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలుకు జాతి సహకారం, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషుల సహకారం తో నేడు సామాజిక ఉద్యమాల ఫలితము సాధించుకొనడం తోపాటు ఎస్సీల వర్గీకరణ, దేశ గౌరవ పౌర పుస్కారం అయినా "పద్మశ్రీ "అవార్డు కృ ష్ణ మాదిగ కు లభించడం శ్రమ కార్యాచరణ ఉద్యమాలతో సాధించుకున్నటువంటి ఉద్యమ ఫలితం మూలాలతో దక్కిందని తెలిపారు. సాధించుకున్నాం 30 సంవత్సరాల ఉద్యమ కార్యచరణతో ఎస్సీ వర్గీకర ణ జరిగిందని ఇది 32వ, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అని తెలిపారు. మునుముందు మంద కృష్ణ మాదిగ ఎటువంటి కార్యచరణ ఇచ్చిన దానిలో పాల్గొని అంతిమంగా రాజ్యాధికారం సాధిం చుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, కామేపల్లి మండల ఇంచార్జ్ పగిడిపల్లి ప్రభాకర్ మాది, జిల్లా నాయకులు మామిడాల మోహన్ రావు, చిప్పలపల్లి రఘుపతి మాదిగ, మండల నాయకులు నంద్రు వెంకన్న, గుండ్ల ఆనందరావు, పగిడిపల్లి కాటయ్య, వెంక టేష్, నాగరాజు, చిరంజీవి, ఆనందరావు, వెంకటరత్నం, వెంకన్న, మన్మధరావు, కొండలు, మాగంటి బిక్షం, చిప్పలపల్లి ఉమాదేవి, బుట్టి గోపి, చిప్పలపల్లి నాగరాజు, రవికుమార్, బన్నీ, విజయ, చిలుముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాయిగూడెం లో చోరీకి పాల్పడిన దుండగులు

*కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రుక్కీ తండ పంచాయతీ పరిధిలోని రాయిగూడెం గ్రామానికి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ నాయిని వెంకటనారాయణ నివాస గృహంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి 20 గ్రాముల బంగారం వస్తువులను అపహరించుకుపోయారు. అందుకు సంబంధించిన వివరములు ఏ ఎస్ ఐ కే. వెంకటరత్నం కథనం మేరకు ఇలా ఉన్నాయి. వెంకటనారాయణ మల్టీపర్పస్ విధులకు వెళ్ళగా అతని భార్య కూలీ పనికి వెళ్లడం జరిగింది. ఇంట్లో ఎవరు లేని విషయాన్ని గమనించిన దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న సుమారు 20 గ్రాముల బంగారం వస్తువులను అపరించుకు పోయారు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన వెంకటనారాయణ ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు ఎస్సై పి. శ్రీకాంత్ సారధ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కే. వెంకటరత్నం మంగళవారం తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బందితో




## గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా అప్పారావు ఎన్నిక....

**- అప్పారావును అభినందించిన డాక్టర్, మధుబాబు..**

సత్తుపల్లి జులై 7 ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం గంగారం మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా కావేటి అప్పారావును ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరైఏకగ్రీవంగాఎన్నుకున్నారు. గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువ నాయకులు, దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) కి అత్యంత సన్నిహితులుగా ఉన్న కావేటి అప్పారావు ప్రస్తుతం పంచాయతీ వార్డు మెంబర్ పదవి లో కొనసాగుతూ ఉన్నాడు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం గ్రామంలో కృషి చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నాడు. గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు సొంత నిధులతో గ్రామంలో చేస్తున్న ఎన్నో అభివృద్ధి



కార్యక్రమాల్లో కావేటి అప్పారావు తన వంతు కృషిచేస్తూ గ్రామంలో చూరుకైనవ్యక్తిగాపేరుతీసుకున్నాడు. మండలంలోని పెద్ద గ్రామపంచాయతీగా నెలకొన్న గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కావేటి అప్పారావును ఎన్నుకున్నందుకు మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, గ్రామాభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డిలు అప్పారావును అభినందించారు.

## గంగారం పంచాయతీకి ట్రాక్టర్, వాటర్ ట్యాంక్ బహుకరించిన మధుబాబు...

**- ఎమ్మెల్యే దంపతులచే జిపికి అందజేత**

సత్తుపల్లి జూలై 7 ప్రభాతవార్త:





సత్తుపల్లి మండలం గంగారం గ్రామాభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) తండ్రి మాజీ మండల వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) పుట్టినరోజు సందర్భంగాగ్రామపంచాయతీకి ట్రాక్టర్, మంచినీటి వాటర్ ట్యాంకర్ ను, హై స్కూలుకు విద్యార్థులు కూర్చోటానికి బల్లలను మధుబాబు సహకారంతో బహుకరించగా వీటిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు చేతులు మీదగా మంగళవారం అందించారు. చిట్టి నాయన పుట్టినరోజుసందర్భంగా ఎమ్మెల్యే దంపతులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, దాసరి వెంకటరామిరెడ్డి, కుమారుడు మధుమోహన్ రెడ్డి కుటుంబీకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు సొంత నిధులతో ఖర్చు చేస్తూ మీ గ్రామంలో మధుబాబు జన్మించటం మీ అందరూ అదృష్టం గా భావించాలని ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా మధుబాబు కుటుంబీకులనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఏఎంసీ చైర్మన్ దోమఆనంద్ బాబు, సర్పంచ్ కాకర్ల రేవతి, ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కావేటి అప్పారావు, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల హెడ్ మాస్టర్, నాగమణి, శైలు కుమారి, కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కరాటే రమేషు, జల్లిపల్లి వాసుదేవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పరిశీలించిన సబ్ కలెక్టర్...

సత్తుపల్లి జూలై 7 ప్రభాతవార్త:



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ను ఎటువంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి అజయ్ యాదవ్ బిఎల్ఓ లను ఆదేశించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆయన మంగళవారం పరిశీలించి, పలు సూచనలు చేశారు.సత్తుపల్లి మున్సిపాలిటీ లో 3 వ వార్డులో 190 వ పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవెల్ అధికారులు నిర్వహిస్తున్న "సర్" కార్యక్రమాన్ని పరిశీలించారు.ఎన్యుమరేషన్ ఫారాలలో 2002 జాబితాలో ఉన్న వారి వివరాలు, లేని వారి వివరాలు నమోదు, అలాగే బి ఎల్ వో లు ల దగ్గర ఉన్న ఫారం 6, 7, 8 ల పై ఆయనఅడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లు సర్ కార్యక్రమానికి సహకరిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు.సర్ కార్యక్రమాన్ని పూర్తి జాగ్రత్తగా నిర్వహించాలని, తప్పులు ఉండరాదని, పారదర్శకంగా ఉండాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చిన వారందరు తిరిగి ఇస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా అందుబాటులో లేకుంటే మరోసారి ఆ ఇంటిని సందర్శించి అలాంటి వారి వివరాలు కూడా నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ మల్లీశ్వరి , సూపర్వైజర్ వెంగళరావు, బి ఎల్ ఎ మల్లెల్లి అనిల్ ఎన్నికల పరిశీలకులు మధు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిస్పెన్సరీలో ఫిమేల్ డాక్టర్ నియామకం..

**- డాక్టర్ని సన్మానించిన ఐఎన్టియూసి నేతలు...**

సత్తుపల్లి జూలై 7 ప్రభాతవార్త:



సింగరేణి సత్తుపల్లి ఏరియా డిస్పెన్సరీలో వైద్యుల కొరతపై ఇటీవలఐఎన్టీయూసీతరఫున మినిమం వేజెస్ చైర్మన్,సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కు, జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే. సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం మంగళవారం సత్తుపల్లి డిస్పెన్సరీలో ఒక ఫిమేల్ డాక్టర్ విజయ హారికను నియమించడం జరిగింది. ఆమెకు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వారి బృందం శాలవతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన జనక్ ప్రసాద్ కి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్ కి, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి ఐ ఎన్ టి యు సి సత్తుపల్లి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగేసత్తుపల్లి ఏరియాలో కార్మికులు, అధికారులు, వారి కుటుంబ సభ్యుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లల వైద్య సేవల కోసం ఒక పిడియాట్రిక్ (శిశు వైద్య) నిపుణుడిని వెంటనే నియమించాలని కోరారు.అదేవిధంగా, సత్తుపల్లి ప్రాంత ప్రజలు కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతిపాదిత 6 బెడ్ల ఆసుపత్రి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని, ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన వైద్యులు, నర్సులు, పారామెడికల్, ఇతర సిబ్బందిని కూడా తగిన సంఖ్యలో నియమించాలని ఐఎన్టీయూసీ తరఫున యాజమాన్యాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ మురళి కృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ ఫర్జానా, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫ్రక్ బాబు, ఫిట్ సెక్రటరీలు సీతారామరాజు, నగేష్,ఇక్బాల్, ప్రమీల సతీష్, చారి డిఎల్ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ లైబ్రరీ కమిటీ చైర్పర్సన్గా ఎమ్మెల్యే నియామకం.....

సత్తుపల్లి జులై 7 ప్రభాతవార్త :



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలకమైన పదవి కట్టబెట్టింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నా అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రజలకు అందించడంలో ముందంజలో ఉండటమే కాకుండా, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గం నెంబర్ వన్ లో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందును ప్రభుత్వం అభినందించింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్టీ పదవిని నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీ కమిటీ లైబ్రరీ చైర్ పర్సన్ గా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో ఈమె తో పాటు 11 మందిఎమ్మెల్యేలుసభ్యులుగా ఉంటారు.

**- అభినందనలు తెలిపిన ఏఎంసీ చైర్మన్, చైర్పర్సన్...**

ప్రతిష్టాత్మమైన అసెంబ్లీ కమిటీ లైబ్రరీ చైర్పర్సన్ పదవిని ప్రభుత్వంనియమించినందుకు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్,ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, తదితరులు అభినందనలుతెలియజేశారు.

## ఈ నెల 9న ద్వారకా సాయి శాంతి మందిర వార్షికోత్సవం...

సత్తుపల్లి జులై 7 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి రోడ్డు నెం.1లో గల ద్వారకా సాయి శాంతి మందిరం19వవార్షికోత్సవాన్ని ఈ నెల 9వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఉప్పల వెంకట రమణ శాస్త్రి మంగళవారం తెలిపారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ఉదయం కాగడ హారతి ,పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, సంధ్య హారతి, విశేష పూజా కార్యక్రమాలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణంపరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సాయినాథుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో శీతల పండుగ

**- వేడుకలో పాల్గొన్న కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**

**కల్లూరు,జులై 07, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ సొంత గ్రామంలో శీతల పండుగ (సీత్లా భవానీ పండుగ) భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. లంబాడీ (బంజారా) సంస్కృతిలో శీతల పండుగకు విశిష్టమైన స్థానం ఉంది. వర్షాకాలం ప్రారంభంలో గ్రామ ప్రజలు, పశువులు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ తమ ఇలవేల్పు దేవత అయిన సీత్లా భవానీ మాతను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈ పవిత్ర వేడుకలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కొంగరలో వందల ఏళ్ల నాటి అమ్మవారి పురాతన విగ్రహం లభ్యం

**గ్రామస్తులు ప్రత్యేక పూజలు**

**దేవాదాయశాఖ అధికారుల సందర్శన**

*నేలకొండపల్లి, జూలై 7 (ప్రభాతవార్త):*

కొంగర గ్రామంలో 200 ఏళ్ల నాటి అమ్మవారి పురాతన విగ్రహం లభ్యమైంది. గ్రామానికి చెందిన రఘునాథ్ భట్టర్ అనే రైతు పొలంలో మట్టి చదును చేస్తుండగా ఈ పురాతన విగ్రహం బయట పడింది. మట్టితో పాటు జేసీబీ ద్వారా మట్టి కుప్పలలో విగ్రహం వెళ్లింది. మట్టిని చదును చేస్తుండగా విగ్రహాన్ని చూసి ఖంగుతిన్నారు. భయంతో ఎక్కడ నుంచి తెచ్చారో అక్కడకు తీసుకెళ్లి వదిలేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పురాతన కాలం నాటి విగ్రహంగా గుర్తించి పుసుపు, కుంకమలు చల్లి అమ్మవారికి చీర,





సారే, పూలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. పురాతన విగ్రహాన్ని తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న దేవాదాయశాఖ అధికారులు మంగళవారం ఘటనా స్థలంకు చేరుకుని విగ్రహంకు సంబంధించిన వివరాలను సేకరించారు. విగ్రహం లభించిన చోట ఒక పెద్ద గ్రామం ఉండేదని ఇంకా ఇక్కడ మరో 6 విగ్రహాలు ఉండే అవకాశం ఉందని పలువురు వేదపండితులు, అర్చకులు పేర్కోంటున్నారు.

## మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు రాయపూడి

## రామారావును సన్మానిస్తున్న తుంబూరు దయాకర్ రెడ్డి

*నేలకొండపల్లి, జూలై 7 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాయపూడి రామారావు, దుద్దేల పవన్ లను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు



కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మంగళవారం ఖమ్మం లోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని స్థానిక మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాయపూడి రామారావు, దుద్దేల పవన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని తుంబూరు దయాకర్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. మండలం లోని గ్రామ పంచాయతీల సర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు, మాజీ సర్పంచ్ లు దండా పుల్లయ్య, గండు సతీష్, మండల కాంగ్రెస్ నాయకులు నంబూరి రామారావు, నంబూరి నరేందర్, సత్యనారాయణ రెడ్డి

# ఘనంగా మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, జూలై 7 (ప్రభాతవార్త):*

ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నేలకొండపల్లి నందు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్



నాయకులు జెండాను ఎగురవేశారు. అనంతరం, కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మాదాసు వెంకన్న మాట్లాడుతూ దశాబ్దాల అలుపెరుగని పోరాటంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధించడం గొప్ప విజయమని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల వారి కోసం మందకృష్ణ మాదిగ పోరాటం చేసి విజయాలు సాధించారని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, రేషన్ కార్డులు అందే విధంగా క్షేత్రస్థాయిలో ఎన్నో ఉద్యమాలు చేసి మందకృష్ణ మాదిగ విజయం సాధించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.పి.ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు కట్టెకోల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు పొట్టపింజర బాలస్వామి, వడ్లమూడి శీను, మాదాసు ఆదాం, పగిడికత్తుల రాంబాబు, కుక్కల సామేలు, బత్తలకూరి శ్రీనివాసరావు, కుక్కల సుధాకర్, చెరుకుపల్లి సురేష్, మహేందర్, వంశీ, నాగులు, వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 7 (ప్రభాతవార్త*

:గ్రామాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమోతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మారుమూల గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని ఆయన చెప్పారు. మంగళవారం కొత్తకొత్తూరు గ్రామం నందు నూతనంగా మంజూరైన సీసీ రోడ్లకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ గత పదేళ్లలో అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పడేసిందన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాతనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో పనులు శరవేగంగా సాగుతున్నట్లు ఆయన చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తారన్నారు. గుడిసె లేని గ్రామాలను తయారు చేయటమే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు. ప్రతీ రహదారికి బీటీ, సీసీ లు వేయటమే ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, టీజేఏస్ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పొగర్తి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు..

*కూసుమంచి, జూలై 7 ( ప్రభాతవార్త ) :*

ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మహోన్నతమైనదని ఎమ్మార్పీఎస్ నాయకులు తిప్పర్తి సైదులు మాదిగ అన్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని



నాయకను గూడెం గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిప్పర్తి సైదులు మాదిగ మాట్లాడుతూ ఎంఆర్పీఎస్ ఆవిర్భావానికి మూలకారకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అకుంఠితమైన పట్టుదలతో నేడు ఎస్సీ వర్గీకరణ సాధించామని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం తో పాటు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం కూడా నేడే కావడం ఈరోజుకి ప్రత్యేకత సంతరించుకుందని ఆయన అన్నారు. తామంతా మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడిచి ఉద్యమాన్ని ఉరూతలూగించినట్లు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిప్పర్తి సైదులు, ఎం జి ఎఫ్ జిల్లా నాయకులు పొట్టపెంజర కృష్ణ, ఉప్పల కనకారావు, కిన్నెర ఉపేందర్, మీసాల చైతన్య, మందుల రవి, పొట్టపెంజర నాని, పడిశాల చందు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లు ఆధునీకీకరణ చేసేందుకు ప్రణాళికలు

**ఇరు రాష్ట్రాల పోలీసుల మధ్య సత్ససంబంధాలు ఉండాలి**

**మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 7 (ప్రభాతవార్త):*

త్వరలో పోలీసే స్టేషన్ లను ఆధునీకిరణ చేసేందుకు ప్రణాళికలు చేస్తామని మల్టీజోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. పోలీసు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ ఆవరణ అంతా కలియతిరిగారు. సీసీ కెమెరాల పనితీరు ను పరిశీలించారు. రిసెప్షన్ వద్ద కు వెళ్లి సేవలు గురించి ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన మొక్కను నాటారు. పలు రికార్డులను పరిశీలించారు. అధికారులుకు, సిబ్బంది కి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా మల్టీజోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పోలీస్ స్టేషన్ లసురూ.5 లక్షల పోలీస్ స్టేషన్ గా పిలిచే వారని అన్నారు. త్వరలోనే ప్రతీ పోలీస్ స్టేషన్ కు నిధులు కేటాయించి ఆధునీకీకరణ చేపట్టే ప్రణాళికల చేస్తామని అన్నారు. అదే విధంగా పక్క రాష్ట్రాలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని అన్నారు. కేసులు, ప్రమాదాలు ఇతరత్రా సమాచారం కోసం రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరం అన్నారు. రాష్ట్రాల మధ్య కేసుల



వరంగా ఒకరికి ఒకరు సహకరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి సీఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై శ్రీనివాసరెడ్డి తో పాటువివిధ పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా మాత పండుగ వేడుకలు

## గిరిజనుల ప్రత్యేక పూజలు

*కామేపల్లి, జూలై 7 (ప్రభాతవార్త :*

కామేపల్లి మండలంలో మంగళవారం సీత్లా మాత పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.వేడుకలను పురస్కరించుకొని గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల పరిధిలోని గోవింద్రాల, పండితాపురం,గరిదేపల్లి తదితర గ్రామాల్లో ఘనంగా వేడుకలు జరిగాయి.మహిళలు, చిన్నారులు సీత్లా మాత విగ్రహం చుట్టూ సాంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.చిన్నారులు కూడా పెద్దలతో కలిసి ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.సీతల మాతకు మొక్కులు చెల్లించుకున్నారు. పంటలకు చీడపీడలు సోకకుండా,పాడి పంటలు అభివృద్ధి చెందాలని గిరిజనులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.అనంతరం భవానికి భోగ్ సమర్పించి, ప్రసాదం పంపిణీ చేశారు.గరిదేపల్లి బట్టు బజారులో బట్టు రమేష్ తిరుమల దేవి దంపతులు శీతల అమ్మ వార్లకు గద్దెలు స్వయంగా నిర్మించి పూజలు నిర్వహించారు.సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో కోలాహలంగా పండుగ వాతావరణంలో జరుపుకున్న సీత్లా పండుగ వేడుకలలో కొమ్మినేపల్లి సర్పంచ్ ధారావత్ అనురాధ,గరిదేపల్లి సర్పంచ్ కంసేలి,గోవింద్రాల సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య, ఉప సర్పంచ్ ఆలోత్ తారా శివ,గరిదేపల్లి గ్రామస్తులు దారావత్ ప్రసాద్, గుగులోతు గోపి, బోద రాజేష్, మహేష్మహిళలు, పాల్గొన్నారు.





# నకిలీ బంగారంతో.. తిరుపతి వెంకన్నకు కాసులు

**నకిలీ బంగారంతో బ్యాంకులకు బురిడీ**

**అమాయక గిరిజనుల పేరుతో నకిలీ గోల్డ్ లోన్లకు కుట్రలు**

**ఇప్పటికే పలు ప్రైవేట్ ఫైనాన్స్, బ్యాంకులను మోసగించే యత్నాలు**

**నకిలీ నగలకు బంగారపు పూత పోస్తూ బ్యాంకులో రుణాలకు ప్రయత్నాలు**

**నకిలీ వెంకన్న వల నుంచి తప్పించుకున్న పలువురు**

**కారేపల్లి, ఇల్లందు మండలాల్లో గిరిజనులే నకిలీలోన్లకు టార్గెట్**

**నకిలీ వెంకన్న నకిలీ బంగారంతో చిక్కేనా నకిలీ నగలకు బంగారు పూత..**

**బ్యాంకులనే బురిడీ కొట్టే స్కెచ్ ప్రైవేట్ ఫైనాన్స్‌ల తర్వాత బ్యాంకులే లక్ష్యం**

**ఇల్లందు, జూలై 7, ప్రభాతవార్త:**

బయటకు చూస్తే బంగారం... పరీక్షి స్తే నకిలీ..! ఇదే ఫార్ములాతో బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలను మోసం చేస్తూనే, అమాయక గిరిజనుల పేర్లను అడ్డం పెట్టుకుని గోల్డ్ లోన్లు పొందే భారీ కుట్ర ఇల్లందు, కారేపల్లి మండ లాల్లో నిశ్శబ్దంగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ నగలకు ప్రత్యేకంగా బంగారు పూత పూసి అసలు బంగారంలా మార్చి బ్యాంకుల్లో తనఖా



పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ఈ వ్యవహారం వెనుక "తిరుపతి వెంకన్న"గా పిలవబడే వ్యక్తి పేరు స్థానికంగా వినిపిస్తుండగా, ఇప్పటికే పలువురు అతని వలలో చిక్కినట్లు, మరికొందరు చివరి నిమిషంలో తప్పించుకున్నట్లు తెలుస్తోంది.

**గిరిజనుల పేర్లే ఆయుధం..!**

పేద గిరిజన కుటుంబాలను ఎంచుకుని "మీకు ఏ ఇబ్బంది ఉండదు... మీ పేరుతో లోన్ తీసి కొంత డబ్బు ఇస్తాం" అంటూ నమ్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొద్దిపాటి డబ్బు ఆశతో అంగీకరించిన వారు, తర్వాత తమ పేర్లపై లక్షల రూపాయల రుణాలు నమోదయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి రుణం డిఫాల్ట్ అయితే చట్టపరమైన చర్యలు మాత్రం వారి మీదే పడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి.

**బ్యాంకులను పరీక్షి స్తున్న ముఠా..?**

మొదట ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల్లో ప్రయత్నాలు చేసిన ఈ ముఠా, ఇప్పుడు బ్యాంకులపై దృష్టి పెట్టినట్లు సమాచారం. నగల స్వచ్ఛతను పరీక్షి ంచే విధానంలో ఉన్న చిన్నచిన్న లోపాలను ఆసరాగా తీసుకుని మోసానికి పాల్పడాలని ప్రయత్నిస్తున్నారనే ప్రచారం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. చివరి నిమిషంలో బయటపడ్డ బాధితులు"మీ ఆధార్ కార్డు ఇవ్వండి... ఒక సారి బ్యాంకుకు రం డి... మీకు డబ్బు వస్తు ంది" అంటూ సంప్ర దించినా, అను మానం వచ్చి వెనక్కి తగ్గిన పలువురు ఉన్న ట్లు సమాచారం. వారు సమయానికి అప్ర వ ౖత్తం కావడంతో పెద్ద మోసంతప్పిందని గ్రామాల్లో చర్చ జరుగుతోంది.

**నిజానిజాలు తేల్చాల్సిన బాధ్యత అధికారులదే**

ఈ వ్యవహారంపై పోలీసు శాఖ, బ్యాంకు ఉన్నతాధికారులు,

గిరిజన సంక్షేమ శాఖ, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నకిలీ నగలతో రుణాలు పొందే ప్రయత్నాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అమాయక ప్రజలను ముందుకు నెట్టి వెనుక నుంచి మోసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**గిరిజ్నన తస్మాత్ జాగ్రత్త..**

తిరుపతి వెంకన్నలాంటి అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి ఆధార్, పాన్, బ్యాంకు పాస్‌బుక్, బంగారు నగలు లేదా ఇతర పత్రాలు ఎవరికీ ఇవ్వవద్దు.

"మీ పేరుతో లోన్ తీస్తాం... మీకు వాటా ఇస్తాం" అనే మాటలు విన్న వెంటనే అప్రమత్తం కావాలి. అనుమానాస్పద వ్యక్తుల గురించి

# బెల్ట్ షాపులకి చేరుతున్న ఆ లిక్కర్ ఎక్కడిది..?

**మాది కాదంటున్న లైసెన్స్ హోల్డర్లు...**

**అక్రమ తయారీ ఉన్నదా...**

**ఎన్‌డిపికి ఆస్కారం లేదు...**

**అన్ని వేలు లీటర్లు మందు ఎక్కడినుంచి వస్తుంది....**

**ఎక్సైజ్ యంత్రాంగం ఉన్నట్టా లేనట్టా....**

**సత్తుపల్లి జూలై 7 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని ఏం సూర్, పెనుబల్లి, కల్లూరు, పట్టణ, గ్రామాల్లోని, విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెట్టి పెట్రేగిపోతున్న షాపుల్లోకి వేలాది లీటర్ల లిక్కర్ మందు నిల్వలుఎక్కడి నుంచి వస్తుంది అనేది అందరు మెదల్లో తోలసి వేస్తున్న మిలియన్ డాలర్ల ప్రశ్న. గ్రామాలు పట్టణాలు ఈ దుకాణాలతో కమ్ముకున్నాయి. కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేస్తున్న లైసెన్స్ హోల్డర్లు నియమాలు ఉల్లంఘించరు. ఈ వ్యాపారంలో వారికి అపారమైన అనుభవం గడించినవారు కాబట్టి. తమ అధికారిక లిక్కర్ లైసెన్స్ షాపు నుంచి డబ్బు కట్టి బ్యాచ్ నెంబర్ తో సహా తెచ్చుకున్న బ్రాందీ, విస్కీ, బీరు, తదితర బ్రాండ్లు వారు తెచ్చుకున్న దగ్గరనుంచి వారికి కేటాయించిన ప్రాంతం నుంచి విక్రయించాలనే నిబంధన ఉంది. ఇందుకు విరుద్ధంగా అనుమతి లేని ప్రాంతాలకు తరలించి విక్రయిస్తే వారి లైసెన్సు రద్దు అయిద్ది అనే సంగతి వారికి తెలుసు. కావున ఈ పని ఆ అధికారిక దుకాణదారులు చేయరని సంగతి విధితమే. క్షేత్రస్థాయిలో ఈ బెల్ట్ షాపులు తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. వీటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ పట్టించుకోక పోవడం ఆ శాఖ తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



**లిక్కర్ అక్రమ రవాణా నిషేధం**

అనుమతులు లేకుండా లిక్కర్ను అక్రమ రవాణా చేస్తే తెలంగాణ ఆప్కారి చట్టంలోని కఠినమైన నిబంధనలు ఉన్నాయి. ఆప్కారి యాక్ట్ 17 ఆఫ్ 19 68 మూడవ చాప్టర్లో అక్రమ లిక్కర్ రవాణా ఏ విధంగా నేరమో వివరంగా ఉంది. ఇందులో 9 వ పారాన్ని చదివితే చట్టం ఏం చెప్తుంది అంటే పర్మిట్ లేకుండా ఏ వ్యక్తి వ్యవస్థ కానీ లిక్కర్ ఎగుమతులు, దిగుమతులు, రవాణా చేయటం నిషేధం. అంటే లైసెన్స్ ఉన్న షాపుల్లోనే ఉంచిమద్యం విక్రయించాలన్నమాట. ప్రత్యేక పరిస్థితుల్లో ఒకవేళ ఒక చోట నుంచి మరొక చోటకి తరలించాల్సి వస్తే అంతరాష్ట్ర రవాణా అయితే జిల్లాస్థాయి అబ్కారీ ఎక్సైజ్ సూపరింటెంట్ స్థాయి అధికారి తగ్గకుండా ప్రత్యేక పర్మిట్ జారీ చేస్తారని 11వ చాప్టర్లో చెప్పబడి ఉంది. 12వ పేరాలో దీనికి ప్రత్యేక షరతులు ఉన్నాయి. సబ్ సెక్షన్ ఒకటి ప్రకారం ఏదైనా కంసైన్మెంట్ నీ ట్రాన్స్పోర్ట్ చేయాల్సి వస్తే తాత్కాలిక పర్మిట్ పరిమితులున్నాయి. ఎవరైతే రవాణాలో పాల్గొంటున్నారో వారి పేర్లు పొందుపరచాలి, ఎంత సరుకు (క్వాంటిటీ) రవాణా చేస్తున్నారు స్పష్టంగా పర్మిట్ లో పొందుపరచాలి. ఆ లిక్కర్ యొక్క నాణ్యత లేదా దాని భౌతిక వివరాలు ఉండాలి ఆ దారిలో ఈ పర్మిట్ ఎంత కాలం బతికి ఉంటుందో సూచించి, గడువు తీరిపోతే దానికి కాల దోషం పడు తుంది. ఇలా ఒకటి కాదు అక్రమ రవాణా గురిం చి చాలా నిబంధనలు ఈ చట్టంలో వివరంగా చెప్పబడ్డాయి. ఇలాంటిపరిస్థితుల్లో పట్టణాల్లో, గ్రామాల్లో, విచ్చలవిడిగా విక్రయిస్తున్న లిక్కర్ ఎక్కడినుంచి వచ్చిందో ఆప్కారి శాఖ వారు చెప్పి తీరాల్సిందేనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లైసెన్సు దుకాణాల నుంచి అధికారిక సరుకు బెల్ట్ షాపులకి వెళ్ళటంలేదని యజమానులు పేర్కొంటున్నారు. అబ్కారీ చట్టంలోని చాప్టర్ 4లో చెప్పిన విధంగా ఏ వ్యక్తి అయినా ఒక్క బాటిల్ ను కూడా విక్రయించడానికి అనుమతి లేదు. ఎవరైనా ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాలంటే స్వల్ప పరిమితులతో ఒక వ్యక్తి వినియోగానికి 4 లీటర్లు, ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్, 7.5 లీటర్లు బీర్‌కు అనుమతి ఉంటుంది. అంతకుమించి అనుమతి లేదు అలాంటప్పుడు నియోజకవర్గంలో ఏంసురు, పెనుపెల్లి, కల్లూరు, మండలాల్లో ఇన్ని వేల లీటర్లు బెల్ట్ షాపుల్లో అమ్మకానికి ఎక్కడినుంచి వస్తుందో ఆప్కారి శాఖ తేల్చాల్సింది. లైసెన్స్ వాల్డర్స్ నుంచి తరలించటం లేదు, తయారీ కేంద్రాల లేవు, ఎన్ డి పి కి అంతకన్నా అవకాశం లేదు. ఇన్ని వేల లీటర్లు బెల్ట్ షాపులకి ఎక్కడ నుంచి వస్తుందో తెలుసుకోవడానికి కోర్టు మెట్లు ఎక్కటానికి కొందరు సిద్ధమవుతున్నట్లు మంగళవారం ప్రభాత వార్త కి తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతకాని, జూలై 7, ప్రభాతవార్త**



మండల పరిధిలో నేరడ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు కోట శంకర్ మాదిగ మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటి తరానికి బాసటగా నిలిచిందని అండగా నిలిచిందని వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఎంతో మేలు చేసిందని, గుండె జబ్బు పిల్లల కోసం ఉద్యమం చేస్తే ఆరోగ్యశ్రీకి శ్రీకారం చుట్టిందని, అలాగే రిజర్వేషన్లు సాధించి ఎస్సీ ఉపకులాలకు మేలు చేసిందని ఉద్యోగంలో ప్రమోషన్ ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్ల రిజర్వేషన్ కల్పించిందని అన్నారు. ఈనాడు సామాజిక ఉద్యమ రథసారథి మందకృష్ణ మాదిగ ఎప్పుడైతే ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మొదలుపెట్టిండో అదే రోజు మందకృష్ణ మాదిగ జన్మదినం కావడం మాదిగ జాతికి గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పెరిక నందు,గ్రామ కార్యదర్శి పెరిక ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కనకపుడి శంకర్రావు, కోట శంకర్ గాంధీ, కనకపుడి నాగయ్య,కోటా బిక్షం, పెరిక మదర్, దంతలపల్లి శంకర్ రావు, వంకాయల రాం బాబూ,కనకపుడి శివకృష్ణ వంకాయల రాంబాబు, యేసపోగు రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.



## సొంత గ్రామానికి కిలారు వారి దాతృత్వం

**గ్రామస్తుల సౌకర్యార్థం రోడ్డు కోసం భూదానం**

**రూ.12.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం**

**చింతకాని,ప్రభాతవార్త**

మండల పరిధిలో నేరడ గ్రామంలో గ్రామాభివృద్ధికి దాతలు ముందుకు వచ్చారు. కీర్తిశేషులు కిలారు సీతయ్య, కిలారు ఖాదర్ ఫరీద్ గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కిలారు సుగుణమ్మ, కిలారు ఝాన్సీ, కిలారు షర్మిల గ్రామంలో రోడ్డు కోసం భూమిని దానం చేశారు.గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయం నుంచి కొత్త రామాలయం వరకు వెళ్లే మార్గానికి 55 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పుతో రోడ్డు కోసం వారు స్థలాన్ని అందించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సిఫారసు మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 12 లక్షల 20 వేల రూపాయలతో ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రోడ్డు వల్ల గ్రామస్తులకు రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్జున్, గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్, మేడా భాస్కర్, కిలారు కిరణ్ తదితరులు పాల్గొన్నారు. దాతల కుటుంబ సభ్యుల సేవను గ్రామ ప్రజలు మరియు నాయకులు కొనియాడారు.



## మాదారంలో ఘనంగా దాటుడు పండుగ వేడుకలు

*కారేపల్లి జూలై 7ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామంలో మంగళవారం గిరిజనుల దాటుడు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు గిరిజనుల సాంప్రదాయానికి అనుగుణంగా ఈ పండుజరుపుకున్నారుఅలంకరించి, దైవంగా కొలుస్తారు. ఏడుగురు దేవతలు మేరమ్మ, తుల్జా, సీల్లా, మంత్రాల్, ద్వాల్అ ంగల్, కంకాళి, హింగ్లి, మాతలను పూజిస్తారు. నైవేద్యంగా



బియ్యంలో బెల్లం వేసి ఉడికించి పాయం చేస్తారు. జొన్నలు. మొక్క జొన్నలతో గుగ్గిళ్లు తయారు చేసి వాటిలో యాట రక్తంను కలుపుతారు, యాట పేగులను వేలాడ కట్టి వాటి కింది నుంచి పశువులను పంపుతూ కోడిని కోసి పశువుల పై నుంచి విసిరి వేయడం ద్వారా పశువులు సురక్షి తంగా ఉంటాయానేది గిరిజనుల నమ్మకం.భవాని ప్రతిమల ఎదురుగా కొద్దిదూరంలో లుంకడ్యా పేరు మీద రాయితో చేసిన ప్రతిమను భవానీల వైపు చూసే విధంగా ఉంచారు. లుంకడ్యా ప్రతిమ మీదపడ్డ నీరు గుంతలో పడేలా గుంతను తీసి ఉంచారు. ఇలా పండుగ సంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ మాట్లాడుతూ సీట్ల భవాని అమ్మవారికి మొక్కుతూ వర్షాలు ఎక్కువ కురవాలని పంటలు సమృద్ధిగా పండే రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటామన్నారు. దానిలో భాగంగానే మేము ప్రతి సంవత్సరం యొక్క పండగని ఎంతో సంతోషంగా జరుపుకుంటామన్నారు. బంధువులు స్నేహితులు ప్రతి ఒక్కరిని ఆహ్వానించి వారికి ఆతిథ్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఏటిఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కురసం అంజయ్య**

**అమ్మ ట్రూత్ సొసైటీ చైర్మన్ బానోత్ రమేష్**

*కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బండిపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గత కొన్ని సంవత్సరాలుగా మూతపడడంతో స్థానిక సర్పంచ్ జి.రమాదేవి,మండల



విద్యాశాఖ అధికారి జి.వెంకట్ ల ప్రోత్సాహంతో తిరిగి తె ర్చుకోగా బండిపాడు గ్రామానికి చెందిన ఏటీఎం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కురసం అంజయ్య తను చదివిన పాఠశాల కావడంతో పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు,నోట్ పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు.అదే విధంగా అమ్మ ట్రూత్ సొసైటీ చైర్మన్ బానోత్ రమేష్ విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కా ర్యక్రమంలో సర్పంచ్ గుగులోతు రమాదే వి,ప్రధానోపాధ్యాయులు పి.రాములు, ఉ పాధ్యాయులు నల్లమోతు శ్రీనివాసరావు, స్థానిక వార్డు మెంబర్లు,



## గ్రామాల్లో ఘనంగా సీత్ల పండుగ సంబరాలు....

**బంజారా సంప్రదాయాలకు ప్రతీకగా అమ్మవారికి ప్రత్యేక పూజలు...**

**డప్పు వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాలతో గ్రామస్థుల సందడి..•**

*;;కారేపల్లి జూలై 7 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో బంజారా గిరిజనుల ఆరాధ్య దైవమైన సాతిభవాని సీత్ల అమ్మవారి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా భాగ్యనగర్ తండా లో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే గ్రామస్తులు ఇళ్లను శుభ్రపరిచి, రంగవల్లులు వేసి పండుగ ఏర్పాట్లు చేశారు. మహిళలు సంప్రదాయ బంజారా వస్త్రాభరణాలతో అలంకరించుకుని, అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి ప్రజలు ఆయురారోగ్యాలు,





పశువులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉండాలని అమ్మవార్లను కోరుకు న్నారు. పండుగలో భాగంగా గ్రామ ప్రజలందరూ ఒకేచోట చేరి డప్పు వాయిద్యాల నడుమ గిరిజన సంప్రదాయలతో నృత్యాలు చేస్తూ ఊరేగిం పుగా గ్రామం వెలుపల ఉన్న సీత్ల భవాని వద్దకు చేరుకొని భక్తులు తమ మొక్కులను చెల్లించుకుని, కొబ్బరికాయలు కొట్టి, పసుపు, కుంకుమ, నైవే ద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిగీతాలు ఆలపిస్తుండగా, యువకులు డప్పులు మోగిస్తూ బంజారా సంస్కృతికి అద్దం పట్టేలా సంప్రదాయ నృత్యాలతో అలరించారు.సీత్ల పండుగ బంజారా గిరిజ నుల సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక ఐక్యతకు ప్రతీకగా ప్రతి కుటుంబం ఈ పండుగను అత్యంత పవిత్రంగా భావించి తరతరాలుగా వస్తున్న ఆచారాలను పాటిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు భక్తిశ్రద్ధ లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని బంజారా సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హర్యా,రామకోటి, లక్ష్మణ్, హరిసింగ్, లచ్చు, రమేష్, హథీరాం, రవి, నాగేష్, గణేష్, కళ్యాణ్, రాజ్ కుమార్ , పాల్గొన్నారు

## రాజలింగాల ప్రాథమిక పాఠశాలకు గేటు వితరణ

**వితరణ చేసిన..నల్లమోతు వెంకట బాబు..శ్రీదేవి దంపతులు**

*ఏన్కూరు, జూలై 07, ప్రభాత వార్త :*

మండల పరిధిలోని రాజలింగాల గ్రామంలో ఉన్న ఎంపీ.పీ.ఎస్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలకు గేటు సరి గా లేకపోవడంతో గ్రామ పంచా యతీ సర్పంచ్ దానసరి నవీన్ ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ పెద్దలు నల్ల మోతు వెంకట బాబు..శ్రీదేవి దంపతులు వెంటనే మానవత దృక్పథంతో ఆలోచించి ప్రాథమిక పాఠశాల గేటుకు అ య్యే ఖర్చు సుమారుగా 50 వేల రూపాయలతో గేటు చేయించడం జరిగింది.గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి న వీన్..గ్రామ ప్రజలు..నల్లమోతు వెంకట బాబు..శ్రీదేవి దంపతులను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా శాలువాల తో సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ దానసరి నవీన్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధి కో సం నిరంతరం కృషి చేస్తున్న నల్లమోతు వెంకట బా బు..శ్రీదేవి దంపతులకు గ్రామ ప్రజలు అందరి తరుపున ఆయ న కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ముందు ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు.ఈకార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ,శ్రీలత,గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ, ఉపసర్పంచ్ తిరపయ్య, వార్డు సభ్యులు నాగమణి ,కౌసల్య, మానస,ప్రియాంక,గ్రామ పెద్దలు మోతుకూరి గోపాల్ రావు,సురేష్,రెడ్డి బోయిన లక్ష్మణరావు,గూగుల నారాయణ,కొంగర వీరయ్య, అంగన్ వాడి టీచర్స్ నరసమ్మ,సరిత,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు నీటి కుంటలు తీసుకోవాలి.

**మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు.**

*ఏన్కూరు, జూలై 07, ప్రభాతవార్త:*

మండలంలోని చిన్న..సన్న కారు రైతులు నీటి కుంటలు తీసుకోవాలని..రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా..నీటి కుంటలు ఉచితంగా తీసే పథకాన్ని పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింద ని మండల వ్యవసాయ శాఖ అధికారి



నరసింహారావు అన్నారు.వర్షాభావ పరిస్థితులు వలన వేసిన ఆరుతడి పం టలకు నీటి అవసరం ఉన్న సమయంలో వర్షం రాకపోతే నీటి కుంటల్లో ఉన్న నీరు పెట్టుకునే అవకాశం ఉంటుంద ని..తద్వారా పంటను కాపాడుకోవచ్చు అని..రైతు సోదరులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఈ కుంటలను తీ స్తారని ఆయన అని తెలిపారు. ఈ నీటి కుంటల వలన పంట అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈ నీటి కుంటలు కావలసినవారు పాస్ బుక్కు జిరాక్స్..ఐదు ఎకరాల లోపు ఉన్న కుటుంబాల వారి ఆధార్ కార్డు..ఉపాధి హామీ జాబు కార్డు..బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ కాపీలు సంబంధించిన వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని ఆయన తెలిపారు.ఈ యొక్క సంబంధిత పత్రాలు మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన తో పాటు మండల ఉపాధి హామీ పథకం సిబ్బందికి అందజేసి రైతులు..ప్రతి ఒక్కరూ నీటి కుంటలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## రాయిగూడెం లో చోరీకి పాల్పడిన దుండగులు

## కేసు నమోదు చేసిన పోలీసులు

*కామేపల్లి, జూలై 7 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రుక్కీ తండ పంచాయతీ పరిధిలోని రాయిగూడెం గ్రామానికి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ నాయిని వెంకటనారాయణ నివాస గృహంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి 20 గ్రాముల బంగారం వస్తువులను అపహరించుకుపోయారు. అందుకు సంబంధించిన వివరములు ఏ ఎస్ ఐ కే.వెంకటరత్నం కథనం మేరకు ఇలా ఉన్నాయి.వెంకటనారాయణ మల్టీపర్పస్ విధులకు వెళ్ళగా అతని భార్య కూలీ పనికి వెళ్లడం జరిగింది.ఇంట్లో ఎవరు లేని విషయాన్ని గమనించిన దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న సుమారు 20 గ్రాముల బంగారం వస్తువులను అపరించుకు పోయారు.విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన వెంకటనారాయణ ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి సంఘటన వివరాలను పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.అతని ఫిర్యాదు మేరకు ఎస్సై పి.శ్రీకాంత్ సారధ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కే. వెంకటరత్నం మంగళవారం తెలిపారు.కాగా సంఘటన స్థలాన్ని ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించారు.చోరీ వివరాలను అడిగి తెలుసుకుని కేసు దర్యాప్తును వేగవంతం చేశారు.

## కే దంతెనం గ్రామంలో చోరీ

**బంగారు ఆభరణాలు నగదు దోచుకెళ్లిన దుండగులు**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే దంతనం గ్రామంలో పి ఎ సి ఎస్ రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు నగదును దొంగలు దోచుకెళ్లారు వివరాల్లోకెళ్తే దంతెనం గ్రామానికి చెందిన యేసుదాసు అనే రిటైర్డ్ ఉద్యోగి అతని భార్య జూన్ 14వ తేదీ రాత్రి హైదరాబాదులో ఉంటున్న తమ కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లారు తిరిగి మంగళవారం ఉదయం హైదరాబాదు నుండి ఇంటికి వచ్చారు ఈ క్రమంలో ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉండడం గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉన్న బీరువాలు అన్ని ఓపెన్ చేసి ఉన్నాయి వస్తువులు దుస్తులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి ఇంట్లో దాచి ఉంచిన బంగారు ఆభరణాలు నగదు కనబడకపోవడంతో తాము లేని సమయంలో దొంగలు పడి సొత్తును చోరీ చేసినట్లు వారు గుర్తించారు దీంతో చోరీ జరిగిన సమాచారాన్ని దుమ్ముగూడెం పోలీసులకు అందించగా సిఐ వెంకటప్పయ్య తన సిబ్బందితో కలిసి బాధితుని ఇంటికి వెళ్లి పరిశీలించారు క్లూస్ టీం ని రప్పించి వేలిముద్రలను సేకరించారు తన ఇంట్లో జరిగిన దొంగతనం విషయంలో బాధితుడు యేసుదాసు దుమ్ముగూడెం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు





## కల్లూరులో ముమ్మరంగా ఓటర్ల నమోదు కార్యక్రమం

**కల్లూరు, జూలై 07, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 104వ బూత్‌లో ఓటర్ల నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మొత్తం 200 ఎస్ఐఆర్ ఓటర్ ఫారాలను సేకరించి, ఓటర్ల వివరాలను నమోదు చేశారు.104వ బూత్ లెవెల్ ఆఫీసర్ పసుపులేటి శ్రీలక్ష్మి ్మ, బూత్ లెవెల్ ఏజెంట్ బొల్లం ఉపేందర్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగింది. ఈ ఓటర్ల నమోదు కార్యక్రమంలో బొల్లం శివ, బొల్లం శివ గోపి కృష్ణలు ప్రత్యేకంగా సహాయ సహకారాలు అందించి, తమకు అప్పగించిన బాధ్యతను బాధ్యతాయుతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలతో పూర్తిగా భర్తీ చేసిన 200 ఫారాలను మంగళవారం బిఎల్ఓ పసుపులేటి శ్రీలక్ష్మి ్మ కి అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో 104వ బూత్ పరిధిలోని ఓటర్లు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## సన్ రైజ్ సంస్థ ద్వారా పాఠశాలలో సామాగ్రి వితరణ

**కల్లూరు,జూలై 07, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వస్తువులు షూ, బెల్ట్, టై మొదలైన సుమారు పదిహేను వేల రూపాయల విలువైన వస్తువులు బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు తండ్రి ఏనుగు రాఘవయ్య వర్ధంతి సందర్భంగా సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కల్లూరు మండల పంచాయతీ అధికారి ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం చాలా ఆనందంగా ఉందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతి దాస్, సంస్థ ప్రతినిధులు ఏనుగు కిరణ్ బాబు, శోభన్ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07:**

తెలంగాణ అసెంబ్లీ షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సన్మానించారు. మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మణుగూరులో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 07:**

మణుగూరు మండలంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలను జెండా పండుగ మాదిరిగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండల అధ్యక్షుడు పొడుతూరి కళ్యాణ బాబు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఎస్పీ సహాయ కార్యదర్శి కొమ్ము హుస్సేన్ మాదిగ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో కేవలం 20 మందితో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ పోరాటం, నేడు 59 మాదిగ, ఉపకులాలకు మేలు చేకూరుస్తూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ వర్గీకరణ సాధించిపెట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాళ్ళ సురేష్, బొమ్మల వెంకటేశ్వర్లు మాదిగ, మంద కోటి మాదిగ, అర కనకన్న మాదిగ, తెలూరు నాగయ్య మాదిగ, మంద కృష్ణ మాదిగ, నాగరాజు మాదిగ, బాబన్న, తేల కృష్ణ, మల్లేశ్వరి, ఇంద్ర, కమలమ్మ, శ్రీలక్ష్మి ్మ, మోనిక, శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.



## వైద్యం వికటించి రిటైర్ లైన్ మేన్ మృతి...

**- ఆసుపత్రి ఎదుట బంధువులు ఆందోళన**

**ఖమ్మం అర్బన్ జూలై 7(ప్రభార్త వార్త):**

ఖమ్మం ఖమ్మం నగరంలో ఓ ఆసుపత్రిలో వైద్యం వికటించి ఎన్పీడీసీఎల్ రిటైర్ సివియర్ లైన్ మేన్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బందువుల కథనం మేరకు.. ఎన్పీడీసీఎల్ రిటైర్ సివియర్ లైన్ బులుసు బాబురావు(65) అనారోగ్యం కారణంగా మంగళవారం మధ్యాహ్నం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. అక్కడ వైద్యులు పరిశీలించి సర్జరీ చేయాలని చెప్పారు. బంధువుల అంగీకారం మేరకు సర్జరీ సమయంలో మత్తు మందు మోతాదు ఎక్కువ కావడంతో చనిపోయినట్టు బింధువులు ఆరోపించారు. మృతుడి బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన కారులను శాంతిచే ప్రయత్నం చేసిన వారు ఆందోళన దిగారు.



## పంచాయతీలకు నిధులు, విధులు, అధికారాలు తక్షణమే బదిలీ చేయాలి

**- వైపి రాజేంద్రప్రసాద్**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూలై 7:**




మంగళవారం ఉదయం ఖమ్మంలోని కేఎల్సి క్లబ్ నందు పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ కమిటీ సమావేశాలు ప్రారంభించారు ఈ సభకు జాతీయ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు వైబి రాజేంద్రప్రసాద్ అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న సుమారు రెండు లక్షల 60 వేల గ్రామపంచాయతీలకు, మండల పరిషత్లకు, జిల్లా పరిషత్లకు, మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన నిధులు, విధులు, అధికారాలను మరియు సిబ్బంది నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బదిలీ చేయాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. అధికార వికేంద్రీకరణ స్థానిక స్వీయ పరిపాలన, స్వయం పోషకత్వాలను స్థానిక సంస్థలకు బదిలీ చేయకపోవడం పంచాయతీ రాజ్ సంస్థలు నిర్వీర్యమైపోతున్నాయని ద్వారా గ్రామాలు శిథిలమైపోయినాయని గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారని దీనికి కారణం గ్రామాలలో గ్రామీణ ప్రజలకు కావలసిన కనీస మౌలిక సౌకర్యాలు త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ లైటింగ్ ఉపాధి మొదలగునవి కొరవడమేనని ఎందువలన గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారని తద్వారా పట్టణాల్లో ఒత్తిడి పెరిగి అక్కడ ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కొరవడుతున్నాయన్నారు పట్టణాల్లోనూ పేద ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలని అందుకు అవసరమైన 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలను మళ్లీ సవరణ చేయాలని మరియు సర్పంచులకు, ఎం పీ టీ సీ లకు ఎంపీపీ లకు జడ్పీటీసీలకు జిల్లా పరిషత్ చైర్మన్, లకు కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు, చైర్మన్ లకు, మేయర్లకు కూడా గౌరవ వేతనాలు గణనీయంగా పెంపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు క్రమంగా అంతరించిపోతున్నాయని గ్రేటర్ హైదరాబాద్ మహానగరం మరియు యోజన రింగ్ రోడ్డు తో ఆర్ ఆర్ ఉత్తర తెలంగాణ మిగతా జిల్లాలు ప్రాంతాలన్నీ గ్రామాలు కనుమరుగై, మినీ పట్టణాలు ఆవిరిబిస్తున్నాయని కానీ ప్రజల జీవన స్థితిగతులలో మార్పులు రావట్లేదని తెలంగాణ ప్రజలు పేదరికంలో అల్లాడిపోతున్నారని సత్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి పుసులూరి నరేంద్ర మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు మౌలిక సౌకర్యాలు లేక పోవడమే కాక ఉపాధి కూడా దొరకడం లేదని అలాగే రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కనుక తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రజలకు మౌలిక సౌకర్యాలు, ఉపాధి గిట్టుబాటు ధరలు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికతో ప్రత్యేక బడ్జెట్ తో ముందుకు రావాలని నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ సమావేశం రేపు కూడా కొనసాగుతుందని తీర్మానాలను రేపు విడుదల చేయడం జరుగుతుందని ఈ సమావేశంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బుద్దేపల్లి సిద్దార్థ (మహబూబ్నగర్ )ప్రతాపరెడ్డి (కర్నూలు) తెలంగాణ పంచాయతీ రాజ్ ఆంధ్ర ఉపాధ్యక్షులు శశికళ యాదవ రెడ్డి (మెదక్ జిల్లా) పురుషోత్తం రెడ్డి (మహబూబ్నగర్ జిల్లా) పుష్కూర్ అశోక రావు (కరీంనగర్ జిల్లా ) శ్రీశైలం యాదవ్ (యాదాద్రి భువనగిరి జిల్లా) లోడిగ వెంకన్న యాదవ్ (ఖమ్మం జిల్లా ) జడ్పీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ (ఖమ్మం జిల్లా) కార్యదర్శులు బర్లే నారాయణరావు (ఖమ్మం జిల్లా ) సామినేని హరిప్రసాద్ (ఖమ్మం జిల్లా) వెంకట్ (శంషాబాద్) శంకర్ యాదవ్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ్మ (విశాఖ ) జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆయనకు రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం) జిల్లా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై వినోద్ రాజు (అనకాపల్లి) జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వానపల్లి ముత్యాల రావు (విశాఖ )జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త పులి రెడ్డి (కడప జిల్లా) ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంఘం శెట్టి సుబ్బ సుబ్బరామయ్య తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు